18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 4 డిసెంబర్ 2024 | పేజీలు 13




## స్వర్ణరథంపై పద్మావతి అమ్మవారి కటాక్షం

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు పద్మావతి పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడవీధుల్లో ఈ ఉత్సవం జరిగింది. కాంతులీనుతున్న స్వర్ణ రథంపై పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఎస్‌ఇ-3 జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈఓ గోవిందరాజన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గురిచూసి.. ఎరవేసి.. పట్టాల్సిందేనా..!!



**సాగునీటి సంఘ అధ్యక్ష పదవికి పెరిగిన పోటీ**

**పావులు కదుపుతున్న ఆశావహులు, అధినాయకుల ప్రసన్నం కోసం ప్రదక్షిణలు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** డిసెంబరు 5 నుంచి సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కొత్త షెడ్యూల్‌ను జలవనరుల శాఖ విడుదల చేసింది. ఇప్పటికే ఈ ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉన్నా అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వాయిదా పడ్డాయి.సాగునీటి సంఘాలు ఎన్నికలు గ్రామాల్లో రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. సాగునీటి సంఘం అధ్యక్ష పదవుల భర్తీకి కసరత్తు జరుగుతోంది. చిట్టమూరు మండలంలో మొత్తం 30 చెరువుల సాగునీటి సంఘాలకు గాను ఎన్నికల నిర్వహణకు జాబితాలు

మిగతా 2లో




ఉత్తరక్రియలు

మా తండ్రి గారైన

శ్రీ వేలూరు జనార్ధన రెడ్డి గారు

తేది 25.11.2024 సోమవారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

తేది 04.12.2024 బుధవారం రాత్రి "శిలా ప్రతిష్ఠ"

తేది 05.12.2024 గురువారం ఉదయం "బ్రాహ్మణ బియ్యాలు"

శిరసనంబేడు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

శ్రీ వేలూరు జనార్ధన రెడ్డి గారు

కుమారులు :- వేలూరు మురళికృష్ణా రెడ్డి, వేలూరు హరిబాబు రెడ్డి


## వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు వలస కూలీలు మృతి

**వివాహమైన మూడు నెలలకే మృత్యువు ఒడిలోకి**

**చిట్టమూరు మండలం మల్లాం సమీపంలో ఘటన**







5లో

## నాయుడుపేట సబ్‌డివిజన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు నాయుడుపేట సబ్ డివిజన్, పెళ్లకూరు, దొరవారిసత్రం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి ఎస్‌హెచ్‌ఓ, పోలీస్ స్టేషన్ల సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్లనందు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేయుటకు అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ, మహిళా సంభందిత నేరాల పట్ల వెంటనే స్పందించి బాధితులకి సరైన న్యాయం చేయాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత మనదేనన్నారు. హైవే రహదారుల యందు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి, ప్రమాదకరమైన మలుపులు, రోడ్ క్రాసింగ్‌లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులను,

మిగతా 2లో

## ఎంపీ లాడ్స్ నిధులను సకాలంలో ఖర్చు చేయండి

**సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయండి... చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎంపీ లాడ్స్ కింద జిల్లాకు అందిన నిధులను సకాలంలో ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని



సమావేశ మందిరంలో ఎంపిలాడ్స్ నిధుల వినియోగంపై సిపిఓ, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖల ఎస్‌ఈలు, ఈఈలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంపి లాడ్స్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.4.81 కోట్ల అంచనా వ్యయంతో 88 పనులు మంజూరు కాగా రూ.73లక్షలతో 25 పనులు పూర్తయి 13 పనులు పురోగతిలో ఉన్నాయని, పురోగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఇంకనూ ప్రారంభించని పనులను వెంటనే

మిగతా 2లో

## ప్రాజెక్టుల భూసేకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు,తిరుపతి రేణిగుంట బైపాస్ రోడ్డుకు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలపై, నిర్మాణ పనులపై ఎన్హెచ్ఎఐ, రెవెన్యూ సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులకు, తిరుపతి రేణిగుంట బైపాస్ రోడ్డు తదితరాలకు సంబంధించిన పలు భూసంబంధిత పెండింగ్ అంశాలపై, నిర్మాణ పురోగతిపై జెసి శుభం బన్సల్‌తో కలిసి వర్చువల్ విధానంలో ఎన్‌హెచ్‌ఏఐ పీడిలు, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్డీఓలు తిరుపతి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి రామ్మోహన్, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తహశీల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్న కడప-రేణిగుంట, తిరుపతి-మదనపల్లి, రేణిగుంట-నాయుడుపేట 6 లేన్ వంటి రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ (కాలూరు క్రాస్ నుండి రేణిగుంట వరకు) 6 లేన్ల రహదారి వేగవంతం చేయాలని సూచించారు. అలాగే రేణిగుంట నుండి చెన్నై వరకు 4లేన్ల రహదారి విస్తరణ

మిగతా 2లో







## ఎన్టీఆర్ జలాశయంలో మూడు గేట్లు ఎత్తివేత

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఫంగల్ తుఫాన్ వల్ల సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం వల్ల ఎన్టీఆర్ జలాశయానికి భారీ వరద నీరు చేరింది. మంగళవారం దీంతో అధికారుల ఇరిగేషన్ డీఈ జయచంద్ర రెడ్డి, ఏఈ భరత్ కుమార్ అప్రమత్తమై జలాశయంలోని 1,9,20, నంబర్ల గేట్లు తెరిచి350 క్యూబిక్ మీటర్లు నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. దీంతో కలవకుంట పరిసర ప్రాంతాలు గంగాధర్ నెల్లూరు మండల పరిసర ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## తుఫానుకు దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన

### ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయాన్ని అందజేస్తాం - తహశీల్దార్



**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు డీకే మరిపల్లి, మెదవాడలలో ఇళ్లలోకి వర్షపు నీళ్ళు చేరాయి. సమాచారం తెలియడంతో స్పందించిన ఎస్ఆర్.పురం తహసిల్దార్ లోకనాథ పిళ్ళై సంఘటన స్థలానికి చేరుకున్నారు. డీకే మర్రిపల్లి గ్రామానికి చెందిన గుండమ్మ సురేంద్రబాబు, చిన్నక్క చిన్నబ్బా చెందిన ఇండ్లకు వర్షపు నీరు ఎక్కువగా చేరాయి. కుటుంబ అవసరాలకు ఉన్న నిత్యవసర వస్తువులన్నీ తడిసి ముద్దయ్యాయి ఇళ్లలోకి నీరు వెళ్లకుండా ఎర్రమట్టిని ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న జిఎంఆర్.పురం పుల్లూరు పాతపాలెం వంకలకు బ్రాడికేటర్లు ఏర్పాట్లను పరిశీలించారు మెదవాడలో అంగన్వాడిని పరిశీలించారు. బాధితులకు ప్రభుత్వం ద్వారా అందవలసిన సాయాన్ని బాధితులకు అందిస్తామని హామీ ఇచ్చారు.

## బెలారస్ వాణిజ్య ప్రతినిధుల బృందం శ్రీసిటీ సందర్శన

**తడ (శ్రీసిటీ) మేజర్‌న్యూస్:** వ్యాపార పర్యటనలో భాగంగా బెలారస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (బెల్‌సిసిఐ) ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. దయానా తురవా నేతృత్వంలో 14మంది ప్రతి నిధులు ఈ పర్యటనకు విచ్చేయగ, శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలి కారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్మెంట్) పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, పారిశ్రామిక అనుకూలతలు, ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. పర్యటనలో చురుగ్గా పాల్గొన్న ప్రతినిధులు, శ్రీసిటీలోని వివిధ అంశాల గురించి క్షుణ్ణంగా ఆరాతీసి వివరాలు తెలుసుకున్నారు. వస్తు తయారీ, సరఫరా గొలుసు, లాజిస్టిక్స్ సంస్థల ఏర్పాటుతో ముడిపడిన శ్రీసిటీ పారిశ్రామిక అనుకూల వాతావరణం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఆటోమొబైల్ విడిభాగాల తయారీ, ప్యాకేజింగ్ రంగానికి చెందిన కొందరు ప్రతినిధులు, వారి ఉత్పత్తులకు సంబంధిం చిన వ్యాపార అవకాశాలను అన్వేషించారు. సందర్శనలో భాగంగా శ్రీసిటీ అత్యాధునిక మౌళిక సదుపాయాలు, శ్రీసిటీ విశాల స్థలం, అద్భుత మౌళిక సదుపాయాలు, వ్యాపారాను కూల వాతావరణాన్ని ప్రశంసించిన దయానా తురవ, శ్రీసిటీ యాజమాన్య కృషిని అభినం దించారు. ఈ పర్యటనపై హర్షం వ్యక్తం చేసిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, భారత్, బెలారస్ దేశాల మధ్య వ్యాపార బంధం మరింత బలపడేందుకు ఈ పర్యటన అత్యంత కీలకమైనదిగా తన ప్రకటనలో పేర్కొన్నారు. బెలారస్ వ్యాపార వేత్తలు శ్రీసిటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇది దోహదపడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. పరస్పర ఒడంబడికలు, ఆర్థిక సహకారంతో భారత్, బెలారస్ (తూర్పు యూరప్‌లోని ఒక దేశం) దేశాలు బలమైన భాగస్వామ్యాన్ని కలిగి వున్నాయి. అనేక కీలక రంగాలలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడేందుకు ఈ తరహా ఉన్నత స్థాయి వ్యాపార బృందాల సందర్శనలు దోహదపడనున్నాయి.





## ఉప్పు పరిశ్రమ ఏర్పాటుపై స్థల పరిశీలన

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం దుగరాజుపట్నం పంచాయతీ పరిధిలోని అంజిలాపురం వద్ద సాల్ట్ లైన్స్ ఏర్పాటుకు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా స్థలాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు వాకాడు తాసిల్దార్ రామయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వో శ్రీనివాసులు ఉన్నారు. ఉప్పు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టేందుకు ఆ ప్రదేశాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. అందుకు సంబంధించిన వివరాలు పూర్తిస్థాయిలో తాసిల్దార్, మండల సర్వేయర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి అందజేస్తానన్నారు.



## గురిచూసి.. ఎరవేసి.. పట్టాల్సిందేనా..!!

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధం చేసినట్లు సమాచారం. గురిచూసి, ఎరవేసి, పదవి పట్టాల్సిందేనన్న చందాగా పరిణామాలపై చర్చలు జోరందుకున్నాయి. పదవి దక్కించుకునేందుకు ఇప్పటికే ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.నేతల మెప్పు కోసం,అధినాయకుల ప్రసన్నం కోసం ప్రదక్షిణలతో పదవి దక్కించుకునే పనిలో ముమ్మరంగా నిమగ్నమయ్యారు. పదవులను సొంతం చేసు కొనేం దుకు నేతలు పావులు కదుపుతున్నారు. అధినాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునే క్రమంలో ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటుండడం రాజకీయ శ్రేణుల్లో విశ్లేషణలు జోరందుకున్నాయి. మండలంలోని ఆరు పంచాయితీల పరిధిలో 10 వరకు సాగునీటి సంఘాలకు గాను ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నట్లు స్థానికంగా చర్చనీయాంసమైంది. ఒకే పార్టీలో రెండు గ్రూపులు మధ్య ఏర్పడ్డ విభేదాలు కారణంగా సాగునీటి సంఘాల ఎన్నికల్లో అనూహ్య పరిస్థితులు నెలకునే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. మండలంలో ఇదే అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అనివార్య కారణాలతో ఏర్పడ్డ గ్రూపుల నేపథ్యంలో నాయకుల మధ్య నెలకున్న విభేదాలతో సాగునీటి సంఘాల అధ్యక్ష ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి తలనొప్పిగా మారనుందన్న విమర్శలూ వినపడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో పార్టీ పటిష్టతలో క్రియాశీలకంగా,కార్యకర్తలకు అండగా పనిచేసి, నడిపించిన నాయకులను కాదని షోచేసే అనుచరులకు, తమకనుకూలమైన వారికి పదవులు కట్టపెట్టేందుకు రాజకీయాలు చేస్తుండడంపై తమ్ముళ్లు అంతర్మథనంలో పడ్డారు. పార్టీకి అన్నీ తామై నడిపించిన వారికి ప్రాధాన్యం లేకుండా ప్రలోభాలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలూ ప్రస్తుతం చర్చనీయాంశమైయ్యాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కొన్ని పంచాయితీలలో సాగునీటి సంఘాల ఎన్నికలు చిచ్చుపెట్టే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. సాగునీటిసంఘ అధ్యక్ష పదవిపై పట్టుసాధించే దెవరో, పంతం పెంచుకునేదెవరో వేచి చూడాల్సి ఉంది. అదిష్టానం దిదుబాటు చర్యలు చేపడుతుందో, లేదో చూడాల్సి ఉంది.

## ప్రాజెక్టుల భూసేకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

పనులు కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని భూసేకరణలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్ట్ సమీపంలో నాయుడుపేట - తూర్పు కనుపూరు 6 లేన్ల రహదారి 35 కి.మీ, చిల్లకారు క్రాస్ నుండి తూర్పు కాన్పూర్ వరకు 4 లేన్ల రహదారి, తూర్పు కాన్పూర్ నుండి కృష్ణపట్నం పోర్ట్ సౌత్ గేట్ 6 లేన్ల రహదారి 36 కి.మీ, తమ్మినపట్నం నుంచి నారికెళ్లపల్లెను కలుపుతూ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు 4 లేన్లు, పోర్ట్ రోడ్డు పొడిగింపు 6 లేన్ల రహదారి 16 కి.మీ అభివృద్ధి పనులు కూడా టైంలైన్ మేరకు పూర్తి చేయాలనీ సూచించారు. పారిశ్రామిక రంగానికి జాతీయ రహదారుల నిర్మాణం ద్వారా మరింత సౌకర్యం కలగనున్నదనీ తెలిపారు. భూసేకరణ పెండింగ్ అవార్డులు త్వరిత గతిన నిబంధనల మేరకు చేపట్టేలా ఉండాలని తెలిపారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎన్ హెచ్ అధికారులు సమన్వయంతో నిర్దేశించుకున్న త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చెన్నై జాతీయ రహదారి 205కి సంబంధించిన విస్తరణ కొత్త ప్రతిపాదనలకు చెందిన భూసేకరణ చేపట్టాలని, అలాగే రైల్వే ప్రాజెక్టులు నడికుడి శ్రీకాళహస్తి ప్రాజెక్ట్‌కు సంబంధించిన భూ సేకరణలో ఇబ్బందులు లేకుండా ఆర్డీఓలు, తాశిల్దార్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరుపతి పాకాల రైల్వే ట్రాక్ డబుల్ లైన్‌కు సంబంధించిన భూసేకరణ పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసు కోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, పిడి ఎన్హెచ్ఎఐలు తిరుపతి వెంకటేష్, నెల్లూరు ఎంకే చౌదరి, చెన్నై రవీంద్రరావు, తాసిల్దార్లు, విఆర్ఓలు, కలెక్టరేట్ విభాగం డిటి భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ లాడ్స్ నిధులను సకాలంలో ఖర్చు చేయండి

(మొదటిపేజీ తరువాయి)



ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. మంజూరైన పనులలో రూ.5 లక్షల లోపు అంచనా వ్యయం తో ఉన్న పనులను డిసెంబర్ నెలాఖరు లోపు, రూ.5 లక్షల పై అంచనా కలిగిన పనులను మార్చి 2025 లోపు పూర్తి చేయాలన్నారు. చిత్తూరు, మదనపల్లె డివిజన్‌లకు సంబంధించి పిఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్, పిఐయు శాఖలలో ఇతర అభివృద్ధి పనులకు రూ.1.75 కోట్లతో 15పనులు మంజూరు కావడం జరిగిందన్నారు. పంచాయతీ రాజ్ శాఖపై సమీక్షిస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాకు రూ.91.65 కోట్లతో సిసి రోడ్లు, బిటి రోడ్లు, కాంపౌండ్ వాల్స్ వంటి 1,598 పనులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా అంతర్గత సీసీ రోడ్లకు సంబంధించి రూ.24.24 కోట్లతో 435 పనులు పూర్తి కాబడి 70 కి.మీల మేర రోడ్‌ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. సిసి అప్రోచ్ రోడ్‌ల నిర్మాణానికి సంబంధించి రూ.82 లక్షలతో 12 పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. సిసి రోడ్ ల నిర్మాణాన్ని వేగవంతం చేసి వెంటనే బిల్లులను అప్ లోడ్ చేయాలన్నారు. సిసి రోడ్‌లతో పాటు కాంపౌండ్ వాల్స్, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ సాంబ శివారెడ్డి, పిఆర్ డి ఈ చంద్ర శేఖర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ నరేంద్ర, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్,కుప్పం పలమనేరు, పుంగనూరు, నగిరి మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట సబ్‌డివిజన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా అరికట్టలన్నారు. నిరంతరం వాహనాల తనిఖీలను నిర్వహించి, ఎర్ర చందనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాన్ని అరికడుతూ, నేరాలు జరగకుండా నివారించాలన్నారు. నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో గల కేడీలు, బీసీలు, డిసీలు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచుతూ, పోలీస్ స్టేషన్ల పరిధిలో నేర నివారణ చేయుటకు, బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించకుండా అరికట్టడానికి హైవే రహదారుల వరకు నిరంతరం గస్తీ తిరిగాల్సిన అవసరం ఉందనీ, బీట్ సిస్టంను బలోపేతం చేసి, మరింత సమర్థవంతంగా పనిచేసి నేర నివారణ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులను స్వీకరించి చిన్న సమస్యగా ఉన్నప్పుడే ఇరుపక్షాలను పిలిపించి, వారితో సామరస్యంగా మాట్లాడి,సమస్యలు పరిష్కరించాలని ఎటువంటి ఘటనలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో పేళ్లకూరు, దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ల ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.





## దుప్పట్లు పంపిణీ చేసిన తెదేపా నాయకులు సుబ్బు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీ నెట్టిబండలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సుబ్రమణ్యం (బోయ కొండసుబ్బు) ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమశాఖ చిత్తూరు జిల్లా మూర్తి సహాకారం, ఆర్ఆర్ఐ సంస్థ డైరెక్టర్ రామాచార్యులు కృషితో యానాది కాలనీలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈ.కృష్ణయ్య, శ్రీనివాసులు, సుబ్బరాజులు, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు ఢీ... వ్యక్తి మృతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ముచ్చువోలు గ్రామానికి చెందిన సప్పిడి చిన్న సుబ్బరామిరెడ్డి(58) మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో పల్లంపేటలో ఇంటికి కావాల్సిన సరుకులు తీసుకుని ముచ్చివోలుకు తిరిగిపోతుండగా ఎదురుగా వస్తున్న ఉదయగిరి ఆర్టీసీ డిపో బండి తిరుపతి నుండి ఉదయగిరి కి పోతూ ఉండగా పల్లం గ్రామం వద్ద చెరువు కట్టకింద హైవేలో ఢీకొనడంతో చిన్న సుబ్బరామిరెడ్డి అక్కడి కక్కడే మృతి చెందారు. పల్లంపేట పోలీసులు ఆ ప్రాంతాన్ని సందర్శించి కేసు నమోదు చేసి పంచనామా కొరకు బాడీని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.



## విసీకి యోగవాసిష్టం గ్రంథ బహుకరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సుప్రసిద్ధ వ్యాసాశ్రమం ద్వారా తెలుగు భాషలో అనువదించిన యోగవాసిష్టం గ్రంథాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి దంపతులకు మంగళవారం వ్యాసాశ్రమం ప్రతినిధులు బహుకరించారు. జాతీయసంస్కృత విశ్వవిద్యాలయం అధ్యాపకులు, వేదాంత విద్యార్థులు యోగవాసిష్టం గ్రంథాన్ని తెలుగులోకి అనువదించడానికి ఎంతో సహకరించారన్నారు. వారికి చక్కటి మార్గదర్శనం చేసి ఉత్తమ గ్రంథాన్ని తెలుగులోకి తీసుకురావడానికి కృషిచేసిన విసి ప్రొ.కృష్ణమూర్తికి వ్యాసాశ్రమం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ.సి.లలితారాణి, ఆగమవిభాగ అధ్యాపకులు డా.పి.టి.జి రంగరామానుజాచార్యులు, వేదాంత విభాగవిద్యార్థులు పాల్గొన్నారు.



## చల్లాబాబును కలిసిన టీడీపీ నాయకుడు విశ్రాంత డీఎస్పీ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డినీ మంగళవారం టీడీపీ నాయకులు విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు వారి సతీమణి సులోచన మర్యాద పూర్వకంగా వారి నివాసంలోకలిసి తమ ద్వితీయ కుమార్తె కె.నమ్రతశ్రీ వివాహ వేడుకలకు విచ్చేయాలని ఆహ్వానించారు.

## గణనాథుని హుండీ ఆదాయం రూ.1.49కోట్లు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ది వినాయక స్వామి వారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో మంగళవారం ఉదయం లెక్కించగా 1,49,62,798 రూపాయలు ఆదాయం వచ్చినట్లుఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్ తెలిపారు. అందులో బంగారు 5గ్రాములు, వెండి 2 కిలోల 785 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 11,708 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 31,751, వేల రూపాయలు, యుఎస్ఏ 491, డాలర్లు, యుఎఇ 10 ధీరామ్స్, మలేషియా 178 రింగ్ట్స్, ఆస్ట్రేలియా15, డాలర్స్ ఆదాయం 19 రోజులకు వచ్చినట్లు ఈవో వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓలు రవీంద్ర బాబు, విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరి మాధవ రెడ్డి,పర్యవేక్షకులు బాలరంగ స్వామి, సి ఎఫ్ ఓ నాగేశ్వర్ రావు, కోదండపాణి, శ్రీధర్ బాబు, బాలరంగ స్వామి మల్లికార్జున, హుండీ ఇన్ స్పెక్టర్, సుబ్రమణ్యం నాయుడు, సేవకులు, ఆలయ సిబ్బందితో పాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నారని ఆలయ ఈఓ పట్టేం గురుప్రసాద్ పేర్కొన్నారు.



## బ్రాహ్మణపల్లి సచివాలయం తనిఖీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లి సచివాలయాన్ని వెదురుకుప్పం ఎంపీడీవో అమర్నాథ్ మంగళవారం తనిఖీ చేశారు. సచివాలయంలోని పలు రికార్డులను ఎంపీడీవో తనిఖీ చేశారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి పురుషోత్తం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## మలేరియా, డెంగీకు వేర్వేరుగా పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మలేరియా డెంగీ వ్యాధులకు సంబంధించి వేర్వేరుగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఓ.ప్రభావతిదేవి ఆదేశాలమేరకు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఒక్కరోజు ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అక్కడక్కడ మలేరియా, డెంగీ కేసులు రావడం జరుగుతుందని, రక్త పరీక్షలు విరివిగా చేపట్టాలన్నారు, క్షేత్రస్థాయిలో ఆర్డిటి కిట్లు ద్వారా రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. యాక్టివ్ మరియు పాసివ్ పరీక్షలను విరివిగా చేసి పాజిటివ్ నిర్ధారణ అయ్యితే వెంటనే చికిత్స ప్రారంభించాలన్నారు. ఆర్టిటి కిట్లలో డెంగీ పాజిటివ్ వస్తే ఎలిసా పరీక్షకు జిల్లా ఆసుపత్రికి పంపించి పరీక్షించి కన్ఫామ్ చేసి వెంటనే చికిత్స ప్రారంభించేటట్లు చూడాలన్నారు. తద్వారా డెంగ్యూ మరణాలు లేకుండా చేయవచ్చునని తెలిపారు. ప్రతికేసును ఐహెచ్ఐపి పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు.దోమలు అబివృద్ది చెందకుండా ,దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏఎన్ఎంలు, ఆశ వర్కులు పారామెడికల్ సిబ్బంది ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో టీబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి షర్మిల మాట్లాడుతూ 10 శాతం ఒపి కేసులలో టీబీ పరీక్షలు చేయాలన్నారు. అలాగే పిహెచ్‌సి నందు ఆశా కార్యకర్తలు ప్రతి వారం గళ్ళ పరీక్ష కిట్ల ద్వారా అనుమానిత కేసుల నుంచి గల్ల సేకరించి పిహెచ్‌సిలకు పంపించాలన్నారు. డాక్టర్లు సూపర్వైజర్లు వీటినన్నిటిని మానిటర్ చేసి పాజిటివ్ వచ్చిన పేషంట్లకు వెంటనే చికిత్స ప్రారంభించి పూర్తి అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ రామచంద్ర రెడ్డి, సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ, జిల్లాలోని పిహెచ్‌సిల నుంచి ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.



## మత విద్వేషాలకు వర్సిటీలో తావులేదు

### అఖిలపక్ష విద్యార్థి సంఘాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చదువులకు నిలయమైన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం మత విద్వేషాలకు తావు లేదని, అలాంటివి జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఎస్వి యు ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ చెంగయ్యపై జరిగిన భజరంగ్ దళ్ గూండాలా దాడిని ఖండిస్తూ, వర్సిటీ తరగతి గదుల్లో అన్యమత ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఇంచార్జ్ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి విద్యార్థి సంఘాల నేతలు వినతి అందజేశారు. విద్యార్థిసంఘాలనాయకులు చిన్న, అక్బర్, రవి, ఆర్కేనాయుడు, రామ్మోహన్, అశోక్, మల్లికార్జున, శివశంకర్ నాయక్, మహేంద్ర నాయక్ మాట్లాడుతూ 70 ఏళ్ల యూనివర్సిటీ చరిత్రలో ఇలాంటి సంఘటన ఏనాడు జరగలేదన్నారు. విశ్వవిద్యాలయాలలో చదువుల ప్రస్తావన రావడం చాలా దారుణమని, బయట వ్యక్తులు యూనివర్సిటీ ప్రొఫెసర్ల మీద దాడి చేయడం వర్సిటీ ప్రతిష్టతకి భంగం వాటిల్లేలా ఉందన్నారు. కొందరు ప్రొఫెసర్లు ప్రభుత్వం దగ్గర జీతాలు తీసుకుంటూ తరగతిగదిలో అన్యమత ప్రచారాలు చేయడం ఏమాత్రం సరికాదని హెచ్చరించారు. ఇలాంటి సంఘ టనలు వర్సిటీలో జరకకుండా బయటి వ్యక్తులు వర్సిటీలోకి రాకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రంజిత్, అశోక్, బషీర్, రాజు, వినోద్, భార్గవ్ పాల్గొన్నారు.





## సాగునీటి సంఘాల ఎన్నికలపై శిక్షణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని స్త్రీ శక్తి భవనంలో మంగళవారం సాగునీటి సంఘాల ఎన్నికలపై వాకాడు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. వాకాడు తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఎనిమిదో తేదీన నీటిపారుదల సంఘం ఎలక్షన్ జరుగుతుందన్నారు. ఇరిగేషన్ సూచించిన సమాచార మేరకు మండలంలోని 19 ఇరిగేషన్ చెరువులుకి ఆయకట్టుదారుల సంఘం ఎలక్షన్ జరుగుతుందని పోలింగ్ స్టేషన్ వద్ద పోలింగ్ ఆఫీసర్లు, ఎలక్షన్స్ సిబ్బంది ఎలక్షన్ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని తాసిల్దార్ సూచించారు. ఎంపీడీవో అన్నపూర్ణ రావుమాట్లాడుతూ నీటిపారుదల సంఘం ఎలక్షన్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ కృష్ణయ్య, శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, ఏవో శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభకు అంగవైకల్యం అడ్డు కాదు : ఎంఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంగవైకల్యం ప్రతిభకు అడ్డు కాదని, ఆత్మధైర్యంతో అధైర్య పడకుండా ముందుకెళితే జీవితం వెలుగునిస్తుందని అర్బన్ మండలం విద్యాశాఖ అధికారి భాస్కర్ నాయక్ అన్నారు. ఉయ్‌సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ తహ సున్నీసా బేగం సహాయ సహకారాలతో బైరాగి పట్టెడలోని భవిత సెంటర్‌లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ మండలం మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ నాయక్ హాజరై మాట్లాడారు. వికలాంగులమని అధైర్య పడకుండా ధైర్యంతో ముందుకెళ్లాలన్నారు. వికలాంగులకు అండగా నిలుస్తూ వారిని ప్రోత్సహిస్తున్న తహ సున్నీసా బేగంను ఆయన అభినందించారు. తహసున్నీసా బేగం మాట్లాడుతూ అంగవైకల్యం శాపం కాదని, ప్రతి విద్యార్థి ఆత్మ ధైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా భవిత సెంటర్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వందమంది విద్యార్థులకు ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ హాట్ బాక్సులు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కదిరి రవి, రామానాయుడు మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.భానుమతి, భవిత సెంటర్ ఉపాధ్యాయులు.కే.భవాని, బి జ్ఞానమ్మ, ఎంజీఎం హైస్కూల్ ఉపాధ్యాయులు ఎంముని, శారద, బండి మధుసూదన్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సుజాత శివ కుమారి, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.






## నిత్యావసర సరుకులు పంపిణీ

### తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు విజయ్‌కుమార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాన్ కారణంగా రాజీవ్ నగర్ పనసకోన కాలువ పొంగి లోతట్టు వున్న ప్రాంతాలు నీట మునిగిన నిరాశ్రాయులుకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుదీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు జి.విజయ కుమార్ సూచనలు మేరకు 20 వార్డ్ అధ్యక్షులు బాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ మీర్జా. పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి. తెలుగు దేశం కార్యకర్తలు గోపాల్ యాదవ్. వెంకటేశులు ఆచారి రెవెన్యూ సిబ్బంది అధర్యంలో నిరాశ్రాయులకు నిత్యావసర సరుకులు పంపించేయడం జరిగింది. సకలంలో అందించిన ఎమ్మెల్యేకి వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు.

## జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిన టీటీడీ నిఘా, భద్రతా అధికారులు



**తిరుమల మేజర్‌న్యూస్:** ఇటీవల కర్ణాటకలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో టీటీడీ నిఘా, భద్రతా అధికారులు సత్తా చాటారు. ఈ సందర్భంగా టీటీడీ సీవీఎస్వో శ్రీధర్ టీటీడీ ఈఓ జె.శ్యామలరావును టీటీడీ పరిపాలన భవనంలోని ఆయన ఛాంబర్ లో మంగళవారంనాడు కలిసి టీటీడీ వీజీవోలు రామ్ కుమార్, సురేంద్రలు పథకాలు సాధించినట్లు వివరించడంతో ఈవో అభినందనలు తెలియజేశారు. నవంబర్ 26 నుండి 30వ తేదీ వరకు బెంగళూరులోని కబ్బన్ పార్క్‌లోని KSLTS (కర్ణాటక స్టేట్ లాన్ టెన్నిస్ స్టేడియం)లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 25వ ఆల్ ఇండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2024 ను నిర్వహించింది. ఈ పోటీల్లో సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఎస్జీ సహా మొత్తం 20 రాష్ట్ర పోలీసు బృందాలు, పారామిలటరీ బలగాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో వింగ్ వీజీవో రామ్‌కుమార్ వెటరన్ డబుల్స్‌లో రజత పతకాన్ని పొందగా, వీజీవో ఎ.సురేంద్ర ఓపెన్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో రెండు రజత పతకాలు పొందారు. కాగా పతకాలు సాధించిన టీటీడీ వీజీవోలు రామ్ కుమార్, సురేంద్రలు తిరుమలలోని అడిషనల్ ఈవో కార్యాలయంలో అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పతకాలు సాధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వీజీవోలను అడిషనల్ ఈఓ అభినందించారు.

## బాధితుడు సంగీత్‌కు కలెక్టర్ రూ. లక్ష చెక్కు అందజేత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భీమవరం గ్రామం, చంద్రగిరి మండలం గ్రామ వాస్తవ్యులు సంగీత.పి (42సం.) వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోవడం వలన ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నానని తెలపగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారావారిపల్లి పర్యటనలో సదరు వ్యక్తికి ఆర్థిక సాయం అందించాలని ఆదేశించిన మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నందు ఒక లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సదరు వ్యక్తికి అందజేశారు.





## ఫిబ్రవరి 27 నుంచి తెలుగు భాషా ఉత్సవాలు

**– ఉత్సవ పత్రికను ఆవిష్కరించిన వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలుగు భాష పరిరక్షణ లక్ష్యంగా ఫిబ్రవరి 27 నుంచి అంతర్జాతీయ తెలుగు భాష ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణ లక్ష్యంతో తెలుగు అధ్యయన విభాగం-ప్రాచ్య పరిశోధనా సంస్థ - బెంగళూరుకు చెందిన తెలుగు సంపద సంస్థలు సంయుక్తంగా రెండు రోజులపాటు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నారు. తెలుగు భాష ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సమాజంలో వస్తున్న అనేక మార్పుల కారణంగా భాషా, సాహిత్య రంగాల్లోనూ మార్పు చేర్పులు అవసరమవుతుందన్నారు. సాహిత్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వినియోగించుకోవలసిన అవసరం ఉందన్నారు. తెలుగు పరిశోధకులు, కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయి అధ్యాపకులు, సాహిత్యాభిమానులు ఈ సదస్సులో పరిశోధన పత్రాలను సమర్పించవచ్చని వారు కొరారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ, ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, డిఓఏ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.



## ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన పంటలు

**నగరి, మేజర్‌న్యూస్:** ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు అనేక చోట్ల పంటలు నీటి మునిగాయి. కృష్ణారామపురం వద్ద కోతకు వచ్చిన వరి పంట నీట మునగడంతో ఒకపక్క తోటలో కొట్టిన చెరుకు బయటకు రాని పరిస్థితిలో పొలం నిండా నీరు చేరుకునింది ఇంకా వర్షం ప్రభావంతో చెరుకు విత్తనాలు నాటిన పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయి మరికొన్నిచోట్ల జొన్న వరి పైర్లు పూల తోటలు మిరప వంకాయ తోటలు గాలి వానకి నేల రాలడంతో పంటలు దెబ్బతిన్నాయి. ఈ తుఫాన్ కారణంగా అపార పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదనతో వ్యక్తం చేశారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మధ్యలోంక

**– రాకపోకలకు ఇబ్బందులు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పెంగల్ తుఫాను తాకిడికి మండలంలోని పలు వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తంగేలిమెట్ట సమీపంలో ఉన్న మధ్యలోంక మంగళవారం ఉదృతంగా ప్రవహిస్తోంది. మధ్యలోంక చిత్తూరు-తిరుపతి వయా దేవలంపేట రహదారిలో ఉండడంతో రాకపోకలు వంక ఉధృతికి నిలిచిపోయాయి. సోమవారం రాత్రి మండలంలో కుండపోత వర్షం కురవడంతో మారేపల్లి ప్రాజెక్టు నుండి నీరు ఉదృతంగా వంకలో ప్రవహిస్తుండడంతో రహదారిలో వాహనాలు వెళ్లడానికి భయపడుతున్నారు. మంగళవారం చిత్తూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు సైతం వంకలో వెళ్లడానికి డ్రైవర్లు సాహసం చేయలేకుండా వెనుదిరిగారు. దీంతో ప్రయాణికులు కష్టాలను ఎదుర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు వంకలో వెళ్లకుండా ఉండడానికి పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. వంక ఉధృతిని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి వెళ్లారు.



## ఉద్యానవన పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు

**– ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ఉద్యానవన పంటల ను ప్రోత్సహించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళ వారం స్థానిక ఉద్యాన శిక్షణ కేంద్రం, ఆర్టికల్చర్ హబ్ ( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్)లో జాతీయ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టికల్చర్ హబ్ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) జాతీ య సదస్సుకు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు వచ్చార న్నారు. ఈ జాతీయ సదస్సు మూడు రోజులపాటు నిర్వహించినట్లు



తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇజ్రాయిల్ దేశ ప్రతినిధుల సహకారంతో 2018లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో హార్టికల్చర్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు శిక్షణ ఇచ్చి 22 రకాల కూరగాయలు, ఉద్యానవన పంటలను దిగుబడి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం రైతులకు అధిక ఆదాయం పొందే విధంగా ప్రణాళికలు రూపొందించి అమలుపరచునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్ దేశ ప్రతినిధులు, హార్టికల్చర్ అధికారులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి నిల్వలు లేకుండా సత్వర చర్యలు చెప్పకండి

**– నగర కమిషనర్ నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** పెయింజెల్ తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలు నేప థ్యంలో నగరంలో ఎక్కడా నీరు నిల్వ చేరకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య పనుల నిర్వహణ, వర్ష పరిస్థి తులపై తనిఖీ చేశారు. ఎమ్మెస్సార్ సర్కిల్ వద్ద కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో తొలగిం చాలని పారిశుద్ధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ నరసింహ ప్రసాద్ రాంన గర్ కాలనీ, గిరింపేట, ఆనంద థియేటర్, హై రోడ్ ప్రాంతాల్లో మురుగునీటి కాలువ లను పరి శీలించారు. కాలువల్లో వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకాల లేకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో నగర పాలక ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలో వర్షం నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయించి, కూలిన చెట్లను వేగంగా తొలగించారు, పారిశుద్ధ్య పనులు చేపట్టారు.





## పెంగల్ తుఫాన్‌కు పొంగిపొర్లుతున్న వాగులు

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలో పెంగల్ తుఫాన్‌కు పలు గ్రామాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని పాత పాలెం వాగు, పాపిరెడ్డిపల్లి వాగు, జిఎంఆర్ పురం వాగు, పుల్లూరు పరిధిలో దిగువ కమ్మకండిగా ఎగువ కమ్మకండిగా వాగులు డీకే మరి పల్లి వద్ద వంక ఉధృతంగా ప్రవహిస్తున్నది దీనివలన సుమారు 15 గ్రామాలకు పైగా రాకపోకలకు అంతరా యం కలిగింది. వాగుల వద్ద భారీ కేడ్లను మండల అధికారులు ఏర్పాటు చేశారు. వాగులో నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్పుడు ఎవరు రాకపోకలు సాగించరాదు అని మండలాధికారులు గ్రామస్తులకు ఆదేశాలు చేశారు.



# కృష్ణాపురం జలాశయం గేట్లు ఎత్తివేత

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం ప్రాజెక్టులో గరిష్ట మట్టానికి నీరు చేరింది. పెయింజల్ తుఫాన్ ప్రభావం కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్ట్ వరద ఉదృతంగా చేరుతుంది, ప్రాజెక్టు గరిష్ట సాయి నీటిమట్ట 199.27 ఎం సి ఫ్ టీ నీరు చేరుకోవడంతో మంగళవారం మధ్యాహ్నం రెండు ప్రధాన గేట్లు ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ నీరు కుశస్థలి నదిలోకి విడుదల చేశారు. చుట్టుపక్కల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ డ్యాం వద్ద తమిళనాడు పోలీసులు, ఆంధ్ర పోలీసులు, రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



# రోడ్లపై గుంటలు.. నిలిచిన వర్షం నీరు

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు పై గుటలలో నిలిచిన వర్షపు నీటి వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల పై ఉన్న గుంటల వలన చినుకు పడితే చిత్తడిగా తయారవుతుంది. ఇటీవల గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ రోడ్లపై ఉన్న గుంటలకు మరమ్మత్తులు చేయించినా, చిల్లకూరు మండలం లోని కొన్ని గ్రామాల్లో కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు

# విద్య, వైద్య, ఉపాధి కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి

### – అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులకు విద్య, వైద్య, ఉపాధి కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ భవన్ లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు విభిన్న ప్రతిభావంతుల వృద్ధులు హిజ్రాల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ పాల్గొనగా వీరితో పాటు నగర మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, జిల్లా యంత్రాంగం తరఫున విభిన్న ప్రతిభావంతుల విద్య, వైద్య, ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులు అందించిన సమస్యలను జిల్లా కలెక్టర్ వారికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలలో అంగ వైకల్యంతో నడవలేని స్థితిలో ఉన్న వారి కోసం ర్యాంప్ లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన లోన్ లు బ్యాంకు ల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులు అన్నీ రంగాలలో నైపుణ్యం కలిగి ఉండడం తో పాటు క్రీడా రంగం లో సైతం రాణిస్తున్నారని, ఒలింపిక్స్ లో



ప్రతిభ కనపరచడం జరిగిందన్నారు. నగర మేయర్ ఆముద మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నారన్నారు. విభిన్న ప్రతిభావంతులు ఉన్నతమైన ఆలోచనలు కలిగి అన్నీ రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభా వంతుల 10 మందికి టచ్ ఫోన్ లు, నలుగురికి హియరింగ్ ఎయిడ్ లు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో విభిన్న ప్రతిభావంతులు వృద్ధులు హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏ.వై.శ్రీనివాస్ ఈడి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ హరినాథ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, అసోసియేషన్ లీడర్లు మురళి, చంద్రశేఖర్, పెద్ద ఎత్తున విభిన్న ప్రతిభా వంతులు, తదితరులు పాల్గొన్నారు.

# 108 కలిశ ద్రవ్యాలతో శివునికి అభిషేకాలు

### – ఘనంగా ముగిసిన కార్తీక మాసం ఉత్సవాలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సామెత త్రినేత్ర సంభూతుడైన శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో నెల రోజులుగా జరుగుతున్న కార్తీకమాసం



వేడుకలు ఘనంగా ముగిసాయి, ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయ మాజీ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి సహాయ సహకారాలతో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది. ముగింపు వేడుకల్లో భాగంగా పరమేశ్వరునికి 108 కలిశాల ద్రవ్యాలతో అష్టోత్తర కలిశ స్థాపనం పూజలు చేశారు, ఉభయదాతలు నేంద్ర మ్బాకం కృష్ణమూర్తి దంపతుల సౌజన్యం తో జరిపించిన ఈ వేడుకలో భాగంగా ముందుగా 108 కలిశాలలో 108 రకాల ద్రవ్యాలను నింపి వాటిని శివలింగం ఆకారం లో అమర్చి అందులోకి వేదమండితులు మంత్రోచ్చారణల తో దేవతలను ఆవా హనం చేశారు, అనంతరం మాజీ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి దంపతుల చేత పూజ చేయించి ,కలిశాలను భక్తుల చేతపట్టించి ఆలయం చుట్టూ ప్రదక్షణ చేశారు, అనంతరం ఆలయం లోనికి తీసుకువెళ్లి, 108 కలిశాలలోని ద్రవ్యాలతో పరమేశ్వరునికి జరిపించిన అభిషేక మహో త్సవాన్ని భక్తులు కనులారా వీక్షించి పునీతులయ్యారు. అభిషేకాలు చేసారు.

## వరద ప్రవాహంలో కొట్టుకుపోయి

# ఇద్దరు వలస కూలీల మృతి

**– వివాహమైన మూడు నెలలకే మృత్యువు ఒడిలోకి**
**– చిట్టమూరు మండలం, మల్లాం సమీపంలో ఘటన**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరులో పెనువిషాదం చోటు చేసుకుంది. బతుకు దెరువు కోసం పొట్ట చేతపట్టుకుని వలస వచ్చిన వారి జీవితాలు వరద ప్రవాహంలో కలిసిపోయాయి. కాలువలో ఇద్దరు జలసమాధి అయ్యారు. ఇద్దరు చిన్న పిల్లలున్న కుటుంబం ఒకరిది. వివాహమై మూడు నెలలైనా గడవకముందే మృత్యు ఒడిలోకి చేరిన మరొకరి హృదయవిదారకర సంఘటన తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం, మల్లాం సమీపంలో మంగళ వారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో ఓ చికెన్ దుకాణంలో వలస కూలీలుగా పని చేస్తున్న కోట మండలం జరుగుమల్లి సొంత గ్రామమైనా, వివాహం చేసుకుని బుచ్చిరెడ్డిపాళెం లో స్థిరపడ్డ వేణుంబాక మధు సూదన్ రెడ్డి(45), జార్కండ్ రాష్ట్రానికి చెందిన ఎండి షారూక్ (23)లు వరద ప్రవాహంలో మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం కొత్త గుంట చికెన్ దుకాణంలో పనిచేస్తున్న మధురెడ్డి, షారూక్ ఇద్దరూ మల్లాంలోని షాప్ కు చికెన్ తీసుకువెళుతున్న సమయంలో ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద ప్రవాహానికి బాలచంద్రారెడ్డి ఎస్టేట్ సమీపంలో అదుపుతప్పి పడిపోయి గల్లంతయ్యారు. గత మూడు రోజులుగా అధికారులు ఈ రహదారి వెంబడి రొయ్యలవాగు, బాలచంద్రారెడ్డి ఎస్టేట్స్ సమీపంలో వరద ఉదృతంగా ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టి, బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం 7:30 ప్రాంతంలో మధురెడ్డి, షారూక్ లు మోటార్ సైకిల్ పై మల్లాం వెళ్ళేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని, వారించారు. పోలీసుల మాటలు పెడచెవిన పెట్టి ఉడాయించడంతో ప్రమాదవశాత్తు రోడ్డు మార్జిన్ దిగడంతో అదుపుతప్పి బోల్తా పడ్డారు. మోటార్ సైకిల్ నడుపుతున్న మధురెడ్డి కాలువలో పడిపోగా..ఆ వ్యక్తిని కాపాడే క్రమంలో వరద ఉధృతికి షారూక్ కాలువలో పడి గల్లంతైనట్లు పేర్కొన్నారు. ఫెంగల్ తుఫాను ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో మారుమూల ప్రాంతాల్లో సైతం ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి, సమన్వయంతో మండల స్థాయి అధికారులు ఎటువంటి ప్రమాదాలు జరగ కుండా పరిస్థితులను చక్కదిద్దారు. వర్షాలు తగ్గు ముఖం పట్టి, వరద ప్రవాహం తగ్గుతున్న





సమయంలో పెను విషాదం చోటు చేసుకోవడం అధికారులూ జీర్ణించుకోలేక పోయారు. విపరీత, విపత్కర పరిస్థితు ల్లో ప్రజల సహకారం, భాగస్వామ్యం అవసరమని పలుసార్లు చెప్పినా పెడచెవిన పెట్టడంతో జరిగిన విషాద సంఘటన దురదృష్టకరమన్నారు. మంగళ వారం ఉదయం ప్రమాద సంఘటన జరిగిన వెంటనే ఎంపీడీవో మనోహర్ గౌడ్, తహసిల్దార్ ఐవి ప్రసాద్, ఎస్ఐ చిన్న బలరామయ్య, అధికారులందరూ సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జిల్లా అడిషనల్ ఎస్పీ రవి మనోహరా చారి, గూడూరు డిఎస్పీ రమణ కుమార్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వాకాడు సిఐ హుస్సేన్ భాషా పరిస్థితులను దగ్గరుండి పర్యవేక్షించారు. కోట, నాయుడుపేటకు చెందిన అగ్నిమాపక సిబ్బంది, వాకాడు మండలానికి చెందిన జాలర్లు, గజ ఈతగాళ్ళు ప్రైవేటు బోటు సాయంతో గలంతైన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో గల్లంతైన మధురెడ్డి మృతదేహాన్ని బయటకు తీశారు. షారుక్ మృతదేహం కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆచూకీ లభించలేదు. చీకటి పడటంతో గాలింపు చర్యలకు ఆటంకంగా మారడంతో గాలింపు చర్యలను వాయిదా వేసినట్లు ఎస్ఐ చిన్న బల రామయ్య తెలిపారు. అరగంట ముందు వరకు తమతో పని చేసిన వారు ఇక తిరిగిరారన్న విషయం తెలిసిన వెంటనే గలంతైన వారి బంధువులు, మిత్రులతో సంఘటన స్థలం శోక తప్ప హృదయాలతో జనసంద్రంగా మారింది. తమ ప్రాంతంలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు గల్లంతయ్యారన్న వార్త దావానంలా వ్యాపించడంతో అయ్యో.. అంటూ పలు ప్రాంతాలకు చెందిన వారు బరువెక్కిన హృదయాలతో తండోపతండాలుగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాలింపు చర్యల అలసత్వంపై విమర్శలు రాగా, ఇప్పుడు ఓట్లు అవసరం లేదని కాబోలు కనికరం లేని రాజకీయ ప్రతినిధులెవ్వరూ.. కన్నెత్తి చూడలేదని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం, కూలీల యజమాని ఏ విధమైన సహాయ, సహకారాలందించి అండగా ఉంటారోనన్న అంశం స్థానికంగా చర్చినీయాంశమైంది. మృతుడు మధురెడ్డికి భార్య, కుమారుడు, కూతురు ఉండగా, వివాహమైన మూడు నెలలకే షారూక్ మృత్యువాత పడి, గల్లంతైన మృతదేహం ఆచూకీ లభించకపోవడం పలువురిని కలచివేసింది.

## జాతీయ కాపు సంఘం నగరి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎం.వి బాబు నియామకం



**నగరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో జాతీయ కాపు సంఘం అధ్యక్షుడిగా నియమకం పట్ల నగరిలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జాతీయ కాపు సంఘం ప్రచార కార్యదర్శి పి.గోపి రాయల్ అధ్యక్షతన జాతీయ కాపు సంఘం స్థాపకులు అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జోరీ చేశారని తెలిపారు. ఈ సమావేశంలో లీడర్లు జ్యోతి నాయుడు, గుణ, రాజశేఖర్ ,కృష్ణారెడ్డి, చిట్టి, రమేష్, ఎక్కువ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఈ సమావేశంలో ఎం వి బాబు నగిరి నియోజకవర్గం అధ్యక్షులు జాతీయ కాపు సంఘం మాట్లాడుతూ మన బలిజకుల బంధువులకి అండగా ఉంటానని, రాజకీయానికి అన్ని వర్గాలకు న్యాయం చేకూరుస్తానని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత కార్యకర్తకు అండగా తెలుగుదేశం నాయకులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కేవివి పేట గ్రామపంచాయతీ ఇందిరా కాలనీలో దామోదరం అనారోగ్య రీత్యా బాధప డుతూ ఇటీవల రుయా ఆసుపత్రిలో చేరి వైద్యం పొందుతున్న ఆయనను ఆర్‌కేవిబి పేట తెలుగుదేశం పార్టీ క్రియాశీల నాయకుడు నాగభూషణం రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి,దళిత నాయకుడు చంగలరాయులు, మండల యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఢిల్లీ బాబు రెడ్డి, ముని పరామర్శించి పండ్లు, కొంత కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీకి సేవ చేసిన ఈయనను అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## నూతన మండల పిఆర్‌టియు కార్యవర్గం ఎన్నిక





**యాదమరి, మేజర్‌న్యూస్:** స్థాని క ఉన్నత పాఠశాలలో మండల పిఆర్‌టియు నూతన కార్యవర్గ సమావేశం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి అధ్వర్యంలో ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. మండల అధ్యక్షులుగా ఎ. శివప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కె.మోహన్ కుమార్, గౌరవాధ్యక్షులు గా.బి.సురేష్ రెడ్డి, జిల్లాకౌన్సిలర్లుగా ఆనంద పిళ్లై, హరికృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌గా విశ్వనాథ్, మండల మహిళ ఉపాధ్యాయురాలు కాంచన, కార్యదర్శులుగా లతా రమణి, సరసను ఎనున్నకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా మహిళ ఉపాధ్యక్షులు, విచ్చేశారు, ఎన్నికల పరిశీలకుగా జె. భాస్కర రెడ్డి వ్యవహరించారు. ఈకార్యక్రమంనకు వి.ఆర్ మురళి బాబు,మురళి, జగనాధం, ఫాతిమా, అఖిలభాను, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఫెంగల్ తుఫాను బాధితులను ఆదుకోవాలి

**– మాజీ జడ్పీటీసీ ఉప్పల ప్రసాద్**



**కోట, మేజర్‌న్యూస్:** ఇటీవల సంభ వించిన ఫెంగల్ తుఫాను కారణంగా కోట మండలం తీర ప్రాంత ప్రజలు మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ ఉప్పల ప్రసాద్ గౌడ్ విజ్ఞప్తి చేసారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తీరప్రాంత గ్రామాలలో ఫెంగల్ తుఫాను నష్టాన్ని గురించి వివరించారు. తుఫాను ప్రభావంతో ప్రజలు, మత్స్యకారులు బాగా నష్టపోయారని, ముఖ్యంగా కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారులు ఆర్థికంగా కుదేలయ్యారని అన్నారు. 15 రోజులుగా చేపల వేట లేకపోవడంతో మత్స్యకారుల కుటుంబపోషణ భారమైందన్నారు. జూలై నెలలో రావాల్సిన వేట నిషేధ కాలానికి రావాల్సిన మత్సకార భరోసా కూడా రాపోవడంతో జీవనం కష్టతరమైందన్నారు. అంతేకాకుండా నెల రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పనులు లేక పస్తులుంటున్నారని వాపోయారు. ఫెంగల్ తుఫాను బాధితులు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. మండల తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది కొత్తపట్నం గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహించి, ఇక్కడి పరిస్థితులను గుర్తించి వీలైనంత త్వరగా వీరిని ఆర్థికంగా, అన్నివిధాలా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ఏపీ చర్మకార సంఘం నూతన కమిటీ నియామకం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చర్మకార సంఘం తిరుపతి జిల్లా కమిటీని నూతనంగా నియమించినట్టు చర్మకార సంఘం రాష్ట్రఅధ్యక్షుడు బుల్లా రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా పైడికత్తుల కాటయ్య,ఉపాధ్యక్షుడుగా మున్నంగి బాబు, కార్యదర్శిగా పైడికత్తుల చిన్నకాటయ్య, కోశాధికారిగా ఆదూరి దిలీప్, సంయుక్త కార్యదర్శిగా యాసారపు బాబును నియమించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వీరికి పలువురు కులసంఘాల వారు తమ శుభాకాంక్షలు తెలిపారు.

# మఠం ఆస్తులను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీస్వామి హథిరాంజీ మఠంకు చెందిన ఆస్తులను ఎవరు ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తప్పవని



మఠం పరిపాలనాధికారి కేఎస్ రామారావు హెచ్చరించారు. మంగళవారం నగర పరిధిలోని సర్వేనెంబర్ 266/3ఎలో మఠంకు చెందిన 7 సెంట్ల భూమి ఉంది. ఏఐఆర్ రోడ్డుకు ఆనుకుని ఉండడంతో భూమి విలువ కోట్లలో ఉంది.తమ భూమిని రక్షించుకోవడానికి మఠం సిబ్బంది ప్రహరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే నిర్మాణం జరుగుతున్న సమయంలో పక్క భవనంకు చెందిన చంద్రమోహన్ రెడ్డి అనే వ్యక్తి మఠం సిబ్బందితో వాగ్వాదం చేసి ప్రహరీ నిర్మాణంను అడ్డుకున్నారు. దీనిపై మఠం పరిపాలన అధికారి కేఎస్ రామారావు స్పందిస్తూ మఠం ఆస్తులను అన్యాక్రాంతం చేసి ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, మఠం కార్యకలాపాలకు అడ్డొస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎక్స్‌స్టెమ్ ల్యాబ్ ప్రారంభం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలులో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మంగళవారం శ్రీకాళహస్తి ఆర్.పి.బి.యెస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర సరస్వతీ బాయి మునిసిపల్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల పాఠశాలల్లో ఘనంగా యెన్. ఎక్స్ స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల విధ్యా శాఖ అధికారులు భువనేశ్వరి. బాలయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో మూడు ఉన్నత పాఠశాలల్లో యెన్. ఎక్స్ స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కొత్తగా ఒక్కొక పాఠశాలకి రూ.2 లక్షలు విలువ చేసే స్మార్ట్ టివి. లాప్ టాప్. ఇన్వెర్టర్. సైన్స్ ప్రాజెక్ట్ మెటీరియల్. కార్నర్ పెయింటింగ్. యెన్. ఎక్స్ స్టెమ్ ల్యాబ్ తిరుపతి జిల్లాలో 10 పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగింది అని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి. బృందా దేవి. జయసుధ మాట్లాడుతూ షెల్ స్మైల్ ఫౌండేషన్ వారు ఇలాంటి మరెన్నో సహకారాలు తమ పాఠశాల విద్యార్థులకు అందించాలని కోరుతూ వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయ కర్త స్మైల్ ఫౌండేషన్ ప్రతినిది విజయ సారది, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాఠశాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి యూపీ పాఠశాలను పరిధిలో ఉన్న భవిత దివ్యాంగుల విద్యాభ్యాస కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ 2 కృష్ణయ్య పాల్గొన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థి,దాత డాక్టర్ రాజేంద్రప్రసాద్ సతీమణి అరుణ జ్యోతి సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ పాఠశాలలో దివ్యాంగులకు సంబంధించినఎస్కార్ట్,ట్రాన్స ర్ట్,హెూమ్ బేసడ్, గర్ల్స్ స్టైఫండ్,ఫిజియోథెరపీ చేయించు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ శారీరక, మానసిక వికలాంగులైన విద్యార్థులకు మంచి విద్య అందించి విద్యావంతులను చేయాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులురామయ్య, భవిత సెంటర్ టీచర్లు వరలక్ష్మి, స్రవంతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును తెదేపా మండల నాయకుడు రంగనాథ్



**వి.కోట, మేజర్ న్యూస్:** వి.కోట మండలంలో పలు అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళిన వి.కోట తెదేపా అధ్యక్షుడు ఎ.ఎం.రంగనాథ్ సూర్య దినపత్రికతో మాట్లాడుతూ వి.కోట మండలంలో రైతులకు కోల్డ్ స్టోరేజ్.డిగ్రీ కాలేజ్, తూర్పున బైపాస్ రోడ్డు విషయంపై ముఖ్యమంత్రికి నారా చంద్రబాబు నాయుడుకు వినత పత్రం అందజేశారు. త్వరలోనే దీనిని సంబంధిత అధికారులకు నివేదిక పంపిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. విశ్వేశ్వరయ్య. మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతులు దినోత్సవం



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతులు దినోత్సవంను మంగళవారం మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున రావు అధ్య క్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవితా కేంద్రం నందు గల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను గురించి ఉపాధ్యాయురాలు కల్పన, ప్రియాంక వివరించారు. వీరితోపాటు ఫిజియోథెరపీస్ట్ శిరీష పిల్లలకు, తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ప్రతిభావంతులైన విద్యార్దులకు ప్రోత్సాహ బహుమతులను అందజే శారు. తమ పిల్లలకు భవితా కేంద్రం ద్వారా విద్యను, ఆరోగ్యం ను అందిస్తున్నందుకు సంతోషంగా వుందని తల్లిదండ్రులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడ ప్రధానోపా ధ్యాయులు సురేష్, బాలికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీని వాసులు, తల్లిదండ్రులు, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువలో పడి మత్స్యకార్మికుడు మృతి



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** అరణీయార్ మధ్య తూము కాలువలో మత్స్యకార్మికుడు ఆరు ముగం (57) పడి మృతి చెందారు. వివరాలు ఇలా ఎప్పటి లాగే ఆరుముగం మంగళవారం వేకువజామున 5 గంటలకు నిద్రలేచి తన ద్విచక్ర వాహనంపై చేపల వేట నిమిత్తం అరణియార్ జలాశయానికి బయలుదేరారు. ఈ క్రమంలో మార్గ మధ్యంలో ఉన్న అరణియార్ మధ్య తూము కాలువలోకి ఆరుముగం వెళ్తున్న ద్విచక్ర వాహనం దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కాలువ సిమెంటు గట్టు ఆరుముగం తలకు తగిలి తీవ్ర గయాలపాలయ్యారు. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే ప్రయత్నించే లోపే మత్స్యకార్మికుడు ఆరుముగం మృతి చెందాడు. అరణియార్ మత్స్య కార సంఘం తరపున మత్స్య శాఖ నుండి మృతుడు ఆరుముగం లైసెన్స్ నేం.452 ను కలిగి ఉన్నాడు.నిత్యం చెరువులో చేపలు పడుతూ కనిపించే నిరుపేద ఆరుముగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తోటి మత్స్యకార సంఘం సభ్యులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** దివ్యాంగులను ఆదరిం చండి ఎంఈఓ మార్కొండ నాయుడు దివ్యాంగులను మానవత దృక్పథంతో ఆదరించాలని ఎంఈఓ మార్కొండ నాయుడు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మిట్టూరు భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల తల్లిదండ్రులు దివ్యాంగుల పిల్లలను పాఠశాలలకు పంపాలన్నారు. దివ్యాంగులకు పాఠశాలల్లో వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, రవాణా ఖర్చులు, తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 జయవేలు, హెచ్‌ఎం వాసుదేవి, ఐఆర్‌టి మనోహం పాల్గొన్నారు.

## ఎస్వీయూలో ఘటనపై విసి విచారణకు ఆదేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన ఘటనపై వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఉపకులపతి ఆదేశాలుతో రిజిస్టర్ వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సుధారాణి, ఆచార్య జి శ్రీనివాస్, ఆచార్య నరసయ్య, ఆచార్య వెంకటేశ్వర్లతో నిజ నిర్ధారణ కమిటీ వేశారు. ఈ కమిటీ విచారణ ఆధారంగా తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఈ ఘటన పై విసి పోలీస్ విచారణకు ఆదేశించారు.



## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

# భూకబ్జాలపై విచారణ జరపండి

- జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్‌ను శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి కోట వినుత చంద్రబాబు మంగళవారం కలిశారు. మంత్రుల పిలుపు మేరకు వెలగపూడి సచివాలయం ఛాంబర్లో వినుత కోటా మర్యాద పూర్వకంగా కలిసి రాజకీయ పరిస్థితులు, గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసిన భూ కబ్జాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్‌ని సచివాలయం ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పవిత్ర పుణ్య క్షేత్రం దక్షిణ కాశీగా పేరొందిన శ్రీకాళహస్తిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని, పలు అభివృద్ధి అంశాలపై చర్చించి వినతి పత్రం ఇచ్చారు.

## దివ్యాంగు చిన్నారులను ప్రోత్సహిస్తే ప్రతిభ చాటుతారు



**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** దివ్యాంగులైన పిల్లలకు తగిన ప్రోత్సాహం అందిస్తే సాధారణ పిల్లలకు ఏమాత్రం తీసిపోరని మండల విద్యా శాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్యలు అన్నారు. పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో దివ్యాంగులు 10 శాతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. దీనిని తగ్గించాలంటే మేనరిక వివాహాలు, బాల్య వివాహాలు నిర్మూలించాలని చెప్పారు. ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను గురించి వివరించారు. చిన్న వయసులోనే ఇటువంటి పిల్లలను గుర్తించి భవిత పాఠశాలల్లో చేర్చి ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా కొంతమేర సాధారణ స్థితికి తీసుకు రాగలమని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు జనార్ధన్, మజ్ను, ఐ డిఎస్-ఎస్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు సుకన్య, సీఆర్ ఎంటీలు ముని మోహన్, లలిత పాల్గొన్నారు.

## సాగు నీటి సంఘ ఎన్నికలు వాయిదా

**గూడూరు, మేజర్‌న్యూస్ :** సాగు నీటి సంఘాలకు నిర్వహించ తలపెట్టిన ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేసింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ప్రభుత్వం చివరి క్షణంలో ఎన్నికలను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయా జిల్లా కలెక్టర్లకు షెడ్యూల్ విడుదల చేయవద్దని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈనెల 5న షెడ్యూల్ విడుదల చేసి 8న ఎన్నికల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. అందుకనుగుణంగా పోలింగ్ అధికారులకు శిక్షణ, కావల్సిన సరంజామ మొత్తం ఆయా జిల్లాలకు చేర్చడం విశేషం. తుఫాన్ ప్రభావం కొన్ని ప్రాంతాలపై ఇంకా ఉండడం కారణం కావచ్చని సాగునీటి శాఖ అధికారులు విశ్లేషిస్తున్నారు. ఏదిఏమైనా అన్నీ ఏర్పాట్లు పూర్తైన సమయంలో ఎన్నికలు వాయిదా పడడంతో గ్రామాల్లో నాయకులు నిరుత్సాహానికి గురైనారని చెప్పవచ్చు.

## బ్యాడ్మింటన్ పోటీల్లో పివికెఎన్ అధ్యాపకుల ప్రథమ స్థానం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక పివికెఎన్ ప్రభుత్వ స్వయం ప్రతిపతి కళాశాలలో వ్యాయామవిద్య అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న ఆర్.లోకేష్ గ్రంధాల య శాస్త్ర అధ్యాపకులు శ్రీకాంత్ సోమవారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాలల అధ్యాపకుల క్రీడా పోటీలలో డబుల్స్ బ్యాడ్మింటన్ విభాగంలో ప్రథమ స్థానంలో విజేతలగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ జ్యోతి తెలిపారు. ఈ విజయం కళాశాలకు ఎంతో గర్వకారణమని, అధ్యాపకులకు విద్యార్థుల కు ఆదర్శమని తెలిపారు.

## మాజీ ఎంపీపీ వీరేపల్లి సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు పనులు



**పెనుమూరు, మేజర్ న్యూస్:** ఇటీవల కోసం భారీ వర్షాల వల్ల చిత్తూరు- పెనుమూరు రోడ్డు తీవ్రంగా గొంతులో మాయం కావడంతో ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారని. తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబు నాయుడు చొరవతో మంగళవారం సొంత ఖర్చులతో పెనుమూరు చిత్తూరు మార్గమధ్యంలోని మతంపల్లి గ్రామం వద్ద గుంతల మయమైన రోడ్డుకు గ్రావెల్ తో మరమత్తు పనులు చేపట్టారు. అదేవిధంగా సాతంభాకం రోడ్డును కూడా మరమ్మతులు చేపట్టడం జరిగింది. అలాగే కలిగిరి పంచాయతీ బీపీ రోడ్డు మీద చేయడం జరిగింది. రోడ్డు మరమ్మతు పనులు చేపట్టిన మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబునాయుడుని గ్రామస్తులు వాహనదారులు అభినందనలు తెలిపారు.

# దివ్యాంగులును అన్ని రంగాల్లోనూ రాణించాలి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో అన్ని రంగాల్లోనూ ముందుకు సాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక భవిత సెంటర్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని అన్నారు. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని, దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాల్సిందిగా వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు అవసరమైన సాయం అందించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహబూబ్ బాషా, సంక్షేమ శాఖ సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ నిల్వ కేసులో నిందితుడు దిలీప్ రెడ్డి అరెస్టు

**పుత్తూరు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కొల్లడం ఎస్టీ కాలనీలో అక్రమంగా దాచి ఉంచిన 72 బస్తాల రేషన్ బియ్యానికి సంబంధించి నమోదైన కేసులో ప్రధాన నిందితుడు దిలీప్ రెడ్డిని(28) శ్రీసిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం శ్రీసిటీ పరిధిలోని జీరో పాయింట్ వద్ద పోలీసులు నిందితుడు దిలీప్ రెడ్డిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అక్రమ రేషన్ బియ్యం నిల్వపై సమాచారం అందడంతో నవంబర్ 12వ తేదీన శ్రీసిటీ పోలీసులు కొల్లడంలో దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కొల్లడం ఎస్టీ కాలనీలో నివసిస్తున్న పోలయ్య ఇంట్లో దాచి ఉంచిన 72 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసును నమోదు చేశారు. ఈ క్రమంలో దీనిపై దర్యాప్తు ప్రారంభించిన శ్రీసిటీ పోలీసులు సూళ్లూరుపేట మండలానికి చెందిన ప్రధాన నిందితుడు దిలీప్ రెడ్డిని అరెస్టు చేసినట్లు ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు చెప్పారు. స్వాధీనం చేసుకున్న బియ్యం 3600 కేజీలు ఉంటుందన్నారు. అరెస్టు చేసిన నిందితుడు దిలీప్ రెడ్డిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం పంపిణీ అవుతున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. పైగా రేషన్ బియ్యం సేకరణ, దారి మళ్లింపుకు, అక్రమ నిల్వకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. లబ్ధిదారులు కూడా రేషన్ షాపుల ద్వారా పంపిణీ అవుతున్న రేషన్ బియ్యాన్ని తీసుకొని వినియోగించుకోవాలన్నారు. అలాగే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే వాహనాలపై కూడా నిఘా పెట్టడం జరిగింది అన్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలింపులో వాహనాలు పట్టు పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శ్రీసిటీ డిఎస్పి ప్రైదేశ్వరరావు సూచనల మేరకు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ హరిప్రసాద్ అక్రమ రేషన్ బియ్యం తరలింపు, నిల్వపై ఉక్కు పాదం మోపుతున్నారు.

# రైతులు పంటల బీమా చేసుకోవాలి

**గుడుపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని కంచి బంధార్ల పల్లి, పెద్ద బదనవాడ పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించడం జరిగింది, రైతులు ఈ రబీ సీజన్ కు సంబంధించిన వరి, వేరుశనగ, టమోట పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా అమలు అవుతున్న పంట ఇన్సూరెన్స్ ను సద్విని యోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకి ఈ రబీ సీజన్ లో సాగు చేసే వరి, వేరుశనగ దిగుబడి ఆధారిత పంటల బీమా, టమోటకి వాతావరణ ఆధారిత పంట బీమా ఉందన్నారు. ఈ రబీ సీజన్లో వరి, వేరుశనగ, టమాట పంటలు వేసి, ఆ పంటల మీద పంట రుణాలు తీసుకొన్న రైతులు, వాళ్లు రుణాలు తీసుకున్న బ్యాంకుల ద్వారా ప్రీమియం చెల్లించాలని, పంట రుణాలు తీసుకొని రైతులు, కామన్ సర్వీస్ సెంటర్ ల ద్వారా గాని, సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ల ద్వారా గాని భూమి 1బి, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, ఈ పంట నమోదు ధృవీకరణ పత్రం సమర్పించి ప్రీమియం చెల్లించవచ్చు. వరి పంటకు ఎకరాకు రూ. 84లు, వేరుశనగకు ఎకరాకు రూ. 60లు, టమోటా పంటకు ఎకరాకు రూ. 1250లు ప్రీమియంను చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట ఇన్సూరెన్స్ చేసుకున్న రైతులకు వేరుశనగ పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు, వరి పంటకు ఎకరాకు 42 వేల రూపాయలు, టమోటా పంటకి ఎకరాకు 25 వేల రూపాయలు కవరేజ్ అవుతుందని, ఇందుకు రైతులు ఈ రబీ సీజన్ లో ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు, రైతులు డిసెంబర్ 15లోపు వేరుశనగ, టమోటా పంటలకు, వరి పంటకు డిసెంబర్ 31లోపు ఆన్లైన్లో బీమా నమోదు చేసుకో వాలని తెలిపారు. రైతులు పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాల అధికారులను లేదా మండల వ్యవసాయ, ఉద్యానవన అధికారులను సంప్రదించ వచ్చు అని అర్హత ఉన్న, అవసరమైన రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఆన్లైన్లో నమోదు చేయాలి

## - "డాక్టర్ చైతన్య సూచన"



**దొరవారిసత్రం, మేజర్ న్యూస్ :** ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న ప్రతి ఆరోగ్య సేవ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో కూడా నమోదు చేయాలని వైద్యాధికారి చైతన్య సూచించారు. మంగళవారం దొరవారి సత్రం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల నెలవారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య కార్యక్రమాలలో మనం అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించే విధంగా ఆన్లైన్ ఆయా పోర్టల్లో నమోదు ప్రక్రియ తప్పనిసరి అని తెలియజేశారు. చేసిన పనికి, ఆన్లైన్లో రిపోర్టులకు పొంతన లేకపోవడానికి కారణాలేమని రాబట్టారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వ్యవహరించకుండా అప్పగించిన పనిని సకాలంలో పూర్తి చేయాలని వెల్లడించారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ కార్డులు అందించి చేసిన స్క్రీనింగ్ పరీక్షలు అందులో నమోదు చేయాలనితెలియజేశారు. నేడు జరుగుతున్న సిడి, ఎన్ సి డి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ, హెచ్ వి మైథిలి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వభూపాల వాహనంపై కాళీయమర్ధనుడి అలంకరణలో సిరులతల్లి



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం ఉదయం అమ్మవారు సర్వభూపాల వాహనంపై కాళీయమర్ధనుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీవారి హృదయపీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న అలమేలుమంగ. సర్వ భూపాలుర వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. ఇందులో అష్టదిక్పాలకులు ఉన్నారు. వీరంతా నేడు జగదేకవీరుడైన శ్రీవారి అర్ధాంగిని సేవించి తరిస్తున్నారు. సాయంత్రం 4.20 నుండి 5.20 గంటల వరకు అమ్మవారు స్వర్ణరథంపై విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు గరుడ వాహనంపై భక్తులను కటాక్షించారు. వాహన సేవల్లో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో జె.శ్యామల రావు, జెఈఓ వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దిశ ఏ దశలో ఉంది.. పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సవరణల తర్వాత కేంద్ర ప్రభుత్వానికి పంపిన ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు-2019 బిల్లు ప్రస్తుతం ఏ దశలో ఉందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం పార్లమెంటులో ప్రశ్నించారు. ఇందుకు సమాదానంగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖా సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సమాదానం ఇస్తూ సవరణ చేయబడిన ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు-2019 రాష్ట్రపతి పరిశీలన, అనుమతి కోసం స్వీకరించబడిందన్నారు. అయితే చట్ట ప్రకారం, రాష్ట్రపతి ఆమోదం కోసం రాష్ట్రాల నుండి స్వీకరించబడిన బిల్లులు నోడల్ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్లతో సంప్రదించి తదుపరి ప్రక్రియ కొనసాగుతుందని తెలియజేశారు. అన్ని నోడల్ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్ల వారి సలహాలు, సూచనలు స్వీకరించారని తెలిపారు. మహిళా భద్రతా విభాగం, హెూమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలనలని మరింత స్పష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపారని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, నోడల్ మంత్రిత్వ శాఖలు, ఆయా శాఖల ప్రతినిధులతో సమావేశం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మహిళా భద్రతా విభాగం, హెూమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన పరిశీలనలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పందన కోసం వేచి ఉందని ఈ ప్రశ్నకు సమాదానమిచ్చారు.



## దర్శన క్యూలైన్లలో తనిఖీ చేసిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమలలోని శ్రీవారి దర్శన క్యూలైన్లలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఏటీజీహెచ్ వద్దనున్న స్లాటెడ్ సర్వ దర్శన క్యూలైన్లను పరిశీలించి నారాయణగిరి షెడ్ల వద్దకు చేరుకున్నారు. అనంతరం ఫుట్ పాత్ హాల్ (దివ్య దర్శనం)ను తనిఖీ చేసి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్‌లో టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు లడ్డూలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. మరికొందరు భక్తులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనంలో తమకు దర్శనం మరింత త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని చైర్మన్ ను కోరారు. క్యూలైన్ల విధానం, దర్శన సమయం వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



## ఇస్రోలో పిఎస్ఎల్‌వి- సి59
## రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

### కొనసాగుతున్న కౌంట్ డౌన్ ప్రక్రియ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధనసంస్థ(షార్) కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం 4.8 గంటలకు పి.ఎస్.ఎల్.వి-సి59 రాకెట్ ప్రయాగానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు. ప్రయోగానికి సంబంధించి ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్, మిషన్ రివ్యూ(ఎంఆర్ఆర్) సమావేశాన్ని సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. అనంతరం షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో లాంచింగ్ ఆథరైజేషన్ బోర్డుసమావేశం నిర్వహించి ప్రయోగానికి సిగ్నల్ ఇవ్వడం జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించి కౌంట్ డౌన్ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 2:38 గంటలకు ప్రారంభం ఈ ప్రక్రియ 25:30 గంటల పాటు కొనసాగిన తరువాత బుధవారం 4.8లకు పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ను కక్షలోకి పంపనున్నారు. ఈ రాకెట్ ప్రయోగం ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ)కి చెందిన ప్రోబా-3 అనే ఉపగ్రహాన్ని ఇస్రో కక్షలోకి పంపనుంది.



## పంచమి తీర్థానికి విస్తృత ఏర్పాట్లు : జేఈఓ



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల చివరి రోజైన 6న పంచమితీర్థానికి విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ జెఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని పద్మసరోవరంకు నాలుగు వైపులా పంచమితీర్థం ఏర్పాట్లను టీటీడీ అధికారులతో కలిసి జెఈఓ మంగళవారం తనిఖీ చేశారు. అదే విధంగా పుష్కరిణిలో గేట్లు, పంచమితీర్థ మండపాన్ని పరిశీలించారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు, తిరిగి బయటకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరస్నానం అనంతరం భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన షెడ్లను పరిశీలించారు. ముందుగా నవజీవన్ కంటి ఆసుపత్రి వద్ద, తోళ్ళప్పగార్డన్స్‌లో, ఎస్వీ హైస్కూల్, పూడి రోడ్డులో హెూల్డింగ్ పాయింట్లును టిటిడిలోని వివిధ విభాగాల అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం జెఈవో మీడియాతో మాట్లాడుతూ, పంచమితీర్థానికి వచ్చే భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పటిష్టంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల కోసం 120అన్నప్రసాదం కౌంటర్లు, ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అదేవిధంగా క్యూలైన్లలోని భక్తులకు అవసరమైన తాగునీరు, అల్పాహారం, అన్నప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు. డిసెంబరు 5వ తేదీ సాయంత్రం నుండి హెూల్డింగ్ పాయింట్లలోనికి భక్తులను అనుమతిస్తామని, డిసెంబరు 6వ తేదీ ఉదయం వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, బాదంపాలు అందిస్తామన్నారు. హెూల్డింగ్ పాయింట్లలో ఉన్న భక్తులు వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లు, శాశ్వత, తాత్కాలిక, మొబైల్ మరుగు దొడ్లు, సూచిక బోర్డులు, ప్రథమ చికిత్స కేంద్రాలు, మే ఐ హెల్ప్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన 600మంది అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. దాదాపు 1000మంది శ్రీవారిసేవకులు భక్తులకు సేవలందించను న్నట్లు తెలిపారు. పంచమి తీర్థం మధ్యాహ్నం 12 గంటలకు మొదలవుతుందని, కావున హెూల్డింగ్ పాయింట్లలో ఉన్న భక్తులను 11గంటల నుండి విడతలవారీగా పుష్కరిణిలోకి అనుమతిస్తామన్నారు. పంచమితీర్థం ప్రభావం రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనంతో వ్యవహరించి పుణ్యస్నానాలు ఆచరించాలన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఎ అండ్ సీఎఓ బాలాజీ, సీఈ సత్యనారాయణ, ఎస్ఈ జగదీశ్వర్‌రెడ్డి, ఎస్ఇ (ఎలక్ట్రికల్స్) వేంకటేశ్వర్లు, అన్నప్రసాదం స్పెషల్ ఆఫీసర్ శాస్త్రీ, వీజీవో సదాలక్ష్మి, ఏవీఎస్వో సతీష్ కుమార్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**

1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**

1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**

1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## రీహాబిలిటేషన్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసేబులెడ్(రెడ్) దివ్యంగుల దినోత్సవం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక షాది మంజల్ నందు, దివ్యంగుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో దివ్యాంగులకి ఆటల పోటీలు నిర్వహించి వారికి దాతల సహకారంతో బహుమతులు అందజేయడం జరిగింది. .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు ఏరియా హాస్పిటల్ సూపర్ఇండెంట్ షేరీన గూడూరు రైల్వే సూపరిండెంట్ వెంకటేశ్వర్లు రెడ్ గౌరవ అధ్యక్షులు మనపాటి రవీంద్ర బాబు , నాయుడుపేట ఏపీజీబీ ఎంప్లాయ్ గురుస్వామి , శ్రీ కృష్ణ సేవ సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ , ఆరవ పార్వతయ్య , దాతలు నితీష్ ,అద్ధంకి లక్ష్మి , రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, రాజేష్, కోడిపర్తి శ్రీధర్, రామలింగం, పల్లం వెంకటేశ్వర్లు, జమీర్, శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి దాతృత్వంతో ఫల సరుకులు,దుప్పట్లను క్లబ్ అధ్యక్షులు నాసిన నాగులు, సీనియర్ రొటేరియన్ శ్రీ కంటి రామ్మోహనరావు చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.ప్రత్యేక అవసరాలు కలిగిన వారు ఎందులోనూ తక్కువ కాదని, అంగవైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని, సమాజంలో వారు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని,వీరికి మా రోటరీ క్లబ్ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చోళవరం గిరిబాబు, బండి ధనుంజయ రెడ్డి, నెలబల్లి సిద్ధారెడ్డి, మోలే హరినాథ్ రెడ్డి, నాగరాజు రెడ్డి, సనత్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, కోట కృష్ణ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో కార్తీక్ నెల మూడవ మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి త్రోబాల్ క్రీడా పోటీలకు ఎంపికైన పద్మశ్రీని అభినందించిన ఉపాధ్యాయులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ స్థాయి త్రోబాల్ క్రీడా పోటీలకు పద్మశ్రీ ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక నిమిత్తం పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరి గిన పోటీలల్లో టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్తిని ఏ. పద్మశ్రీ, అండర్14 విభాగంలో త్రో బాల్ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్తిని ఏ. పద్మశ్రీ, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న డి. భువనేశ్ లను ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ప్రకాశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో పద్మావతిపురం, కూపు చంద్ర పేట పంచాయితీ సర్పంచులు..

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి డివిజ నల్ స్థాయిలో ఏర్పాటుచేసిన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలో తిరుపతి రూరల్ మండలం పద్మావతి పురం గ్రామపంచాయతీ సర్పంచ్ జ్యోతి, కూపుచంద్ర పేట సర్పంచ్ పిపాసి లను సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం తిరుపతి రూరల్ మండలం సర్పంచులు ఎన్నికైన వారిని సత్కరించి అభినంద నలు తెలియజేశారు. అధికారులు ప్రజాప్రతినిధులతో కమిటీని నియమించడం మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ డివి రమణ, లింగేశ్వర నగర్ సర్పంచ్ కోటీశ్వరరావు, అవిలాల సర్పంచ్ వెంకటరమణ, బ్రాహ్మణ పట్టు మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఓటేరు సర్పంచ్ లక్ష్మీ రాజ, మల్లవరం సర్పంచ్ భారతమ్మ, తిరుచానూరు ఎంపీటీసీ సభ్యులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫొటోగ్రాఫర్లకు అండగా ఉంటాం..

**-కుప్పం ఫొటోగ్రాఫర్ల సేవలు అభినందనీయం**
**-ఫొటోగ్రాఫర్ల కు ఓ.పి.డి లేకుండా సేవలు అందిస్తాం**
**డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ మంజునాథ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఓ.పి.డి లేకుండా సేవలు అందించి అండగా ఉంటామని బి.ఆర్.డి ఆసుపత్రి అధినేత డాక్టర్ సురేష్ బాబు, కె.సీ.మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డాక్టర్ మంజునాథ్, బాలాజీలు తెలిపారు.ది కుప్పం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొంతమంది సభ్యులు కుప్పం పట్టణం లోని కొన్ని ప్రైవేటు హాస్పటల్స్ ను మంగళవారం కలిసారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ అందరికీ అలవాటు అయిన స్మార్ట్ ఫోన్లు రావడంతో ఫొటో స్టూడియోలకు జనం రావడం మర్చిపోయారని, పెళ్ళిల్లో సైతం ఫోటోగ్రాఫర్ల తో సంబంధం లేకుండా ఫోన్లు వాడుతున్నారని రాను రాను ఫోటోగ్రపర్లకు ఆధారణ తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కుప్పం ఫోటోగ్రాఫర్లు మంగళవారం కుప్పం పట్టణంలోని బి.ఆర్ .డి మల్టీహాస్పిటల్ అధినేత డాక్టర్ సురేష్ బాబు,కె.సీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ మంజునాథ్,డాక్టర్ బాలాజీ ,డాక్టర్ శిల్పా లను కలిసి ఫోటోగ్రాఫర్స్ లో చాలా మంది పేదవారు ఉన్నారని వ్యాపారాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూన్నామన్నారు.ఏదైనా అనారోగ్య సమస్యలుతో ఫోటోగ్రాఫర్లు వారి హాస్పటల్ కి వస్తే ఓ.పి.డీ లేకుండా, హాస్పటల్ బిల్లులో సైతం డిస్కౌంట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.వెంటనే వారు స్పందించిన పై డాక్టర్లు ఖచ్చితంగా ఫోటోగ్రాఫర్స్ కు యూనియన్ కు అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.యూనియన్ సభ్యత్వం ఐ.డి కార్డు కానీ, యూనియన్ లెటర్ కానీ చూపిస్తే ఓ.పి.డి లేకుండా చూసి..హాస్పిటల్ బిల్లులో సైతం ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అందరి ఫోటోగ్రాఫర్లు సంక్షేమం కోసం అడిగిన వెంటనే పెద్ద మనసు చేసుకొని అండగా ఉంటామని చెప్పిన డాక్టరు సురేష్ బాబు కు, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ బాలాజీ లకు ఋణపడి ఉంటామని ఫోటోగ్రాఫర్స్ అందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శరత్, శివ రాయల్, గురుమూర్తి, శరవణ,ఆనంద్, దాము, గౌతమ్, జగదీశ్, ప్రశాంత్,కార్తీక్, మనోజ్, సభ్యులు పాల్గొన్నారు.



## తల్లిపాలే శ్రేయస్కరం

**– ఆశ డే సమావేశంలో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్**




**యాదమరి, మేజర్‌న్యూస్:** అప్పుడే పుట్టిన చిన్నారి నుండి 6 నెలల వయసు వరకు శిశువుకి తల్లిపాలే శ్రేయస్కరమని అది తప్ప వేరే ఎలాంటి ఆహారం ఇవ్వరాదని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ స్పష్టం చేశారు. మంగళవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల నెలవారి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆరు నెలల లోపు చిన్నారులకు తల్లిపాలు తప్ప ఇతర ఆహారమేది పెట్టరాదు అన్నారు. బాలింత పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరు నెలలపాటు చిన్నారికి అవసరమయ్యే పోషకాలు అన్ని తల్లిపాలలోనే ఉంటుందని ఈ విషయం గర్భవతుల్లు, బాలింతలకు అవగాహన కల్పించాలని డాక్టర్ సూచించారు. అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ పై మాట్లాడుతూ గుర్తింపు లేని రక్తనిధుల నుండి రక్తము తీసుకొని మార్పిడి చేసుకోవడం ద్వారా, అక్రమ సంబంధాల ద్వారానే ఎయిడ్స్ వ్యాప్తి చెందుతున్నదని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చుని సూచించారు. ఆశ కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గర్భవతులు నమోదు, ఆస్పత్రుల పసవాలు పై అవగాహన కల్పించాలని చెప్పారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సైతం కాన్పులు చేస్తున్నారని ఎలాంటి హైరిస్ హై రిస్క్ లేని గర్భవతులతల్లిపా లే శ్రేయస్కరం ఆషా డే సమావేశంలో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ . అప్పుడే పుట్టిన చిన్నారి నుండి 6 నెలల వయసు వరకు శిశువుకి తల్లిపాలే శ్రేయస్కరమని అది తప్ప వేరే ఎలాంటి ఆహారం ఇవ్వరాదని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ స్పష్టం చేశారు. మంగళవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల నెలవారి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆరు నెలల లోపు చిన్నారులకు తల్లిపాలు తప్ప ఇతర ఆహారమేది పెట్టరాదు అన్నారు. బాలింత పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరు నెలలపాటు చిన్నారికి అవసరమయ్యే పోషకాలు అన్ని తల్లిపాలలోనే ఉంటుందని ఈ విషయం గర్భవతుల్లు, బాలింతలకు అవగాహన కల్పించాలని డాక్టర్ సూచించారు.

అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ పై మాట్లాడుతూ గుర్తింపు లేని రక్తనిధుల నుండి రక్తము తీసుకొని మార్పిడి చేసుకోవడం ద్వారా, అక్రమ సంబంధాల ద్వారానే ఎయిడ్స్ వ్యాప్తి చెందుతున్నదని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చుని సూచించారు. ఆశ కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గర్భవతులు నమోదు, ఆస్పత్రుల పసవాలు పై అవగాహన కల్పించాలని చెప్పారు. యాదమరి ప్రాథమికను యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూడా కాన్పులకు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాణి, ఎం ఎల్ హెచ్ పి లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి చేశారు. ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు భవన నిర్మాణ దశలో ఉంది. పాత భవనంలో వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. తుఫాను కారణంగా వర్షం ఎక్కువ నమోదు కార్డుతో భవనంలో నీళ్లు లీక్ అవుతోంది. వైద్యులు నీళ్లలోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల తిష్ట పట్టించుకునేవారు లేక సిబ్బందికి పాట్లు, ప్రమాదపుటంచుల్లో ఆరోగ్య కేంద్ర భవనం, ఫెంగల్ తుఫాను కారణంగా నానిపోయిన భవన గోడలు ఏ క్షణంలో కూలుతుందో అంటూ బిక్కుబిక్కుమంటూ భయాందోళనలకు గురవుతున్న ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యుత్ సరఫరా వ్యవస్థ సైతం దెబ్బ తిని గోడలపై జరుగుతున్న విద్యుత్ ప్రసరణ. అవస్థలు, ఆటంకాల నడుమ వైద్య సేవలు అందజేయడానికి నానా తిప్పలు పడుతున్న సిబ్బంది ఇబ్బందులను చూస్తున్న రోగులు, ఇప్పటికైనా గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు విప్ స్పందించి భవనం పూర్తి చేసి స్థానికులు కోరుతున్నారు.

## హెూమియోపతి వైద్యంపై అవగాహన పెంచుకోవాలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి హెూమి యోపతి వైద్యశాల డాక్టర్. లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ భారతదేశ ప్రాచీన సంప్రదాయ వైద్యమైన హెూమియోపతి వైద్యం క్రమేపీ మసకబారుతున్న తరుణంలో దాని ఉనికిని చాటేందుకు. కేంద్ర ప్రభుత్వం హెూమియోపతి వైద్యశాలలు ఏర్పాటుచేసి. హెూమియోపతి వైద్యాన్నిప్రజలకు చేరువ చేసేందుకు ఆయుష్ శాఖఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం హెూమియోపతి వైద్యంలో సత్ఫలితాలు సాధించి కృషి చేస్తుందన్నారు. ప్రజలు హెూమియో వైద్యంపై అవగాహన పెంచుకుని హెూమియో మందులు వాడటం ద్వారా చాలా రకాలు సమస్యలను తగ్గించుకోవచ్చని ప్రజలకు అవగాహన కలిగించారు. ప్రజలు అపోహలు వీడి ఇటువంటి సైడ్ఎఫెక్ట్స్ లేని హెూమియో మందులు వాడకంపై అవగాహన పెంచుకోవడం ద్వారా మంచి ఫలితాలు కలుగుతాయన్నారు. హెూమియోపతి వైద్యం హెూమియోపతి మందులు దీర్ఘకాలిక రోగాలను సైతం నయం చేస్తాయని తెలియజేశారు. వాతావరణ మార్పుల్లో వచ్చే స్వల్ప రోగాలు కు సైతం హెూమియోపతిలో మంచి హెూమియోపతి మందులు ఉన్నాయని. వీటిని ఉపయోగించడం వల్ల. భవిష్యత్తులో ఎటువంటి రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలియజేశారు.

## ప్రపంచ ప్రత్యేక ప్రతిభావంతులు దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రత్యేక ప్రతిభావంతులు దినోత్సవం పురస్కరించుకుని శ్రీకాళహస్తి మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో ప్రత్యేక ప్రతిభావంతులు దినోత్సవం నిర్వహించారు. ప్రత్యేక స్పెసిలిటీ సెంటర్ల ద్వారా ప్రత్యేక ప్రతిభావంతులను తీర్చిదిద్ది ఉన్నత చదువులో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి భువనేశ్వరి అన్నారు. శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల లో నీ భవిత కేంద్రంలో ప్రపంచ ప్రత్యేక ప్రతిభావంతులు దినోత్సవం ఘనంగా జరిపారు. భవిత కేంద్రాన్ని పుష్పమాలతో మామిడి తోరణాలతో అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కేంద్రంలో సుమారు 20 మంది ప్రత్యేక ప్రతిభావంతులకు వివిధ రకాలు పోటీలు నిర్వహించారు. వారిని ప్రోత్సహిస్తూ బహుమతులను మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి బాలయ్య అందజేశారు. ప్రత్యేక ప్రతిభావంతులను ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి భువనేశ్వరి మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులు మిగతా పిల్లలుతో సమానంగా రాణించేలా భవిత కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వారిలో నైపుణ్యాన్ని సృజనాత్మకతను గుర్తించి ఉన్నతంగా రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని మోహిత మాట్లాడుతూ తమను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంతో ప్రోత్సహిస్తున్నారని బాగా చదువుకొని ఉన్నతంగా రాణిస్తామంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కేఈ ఆర్ పి జనార్ధన్. మఞ్జు. టేక్ కేర్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ తడుకు బాలాజీ మరణం పార్టీకి తీరని లోటు

**- మాజీమంత్రి రోజా సోదరులు కుమారస్వామి రెడ్డి**



**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు రూరల్ మండలం తడుకు పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తడుకు బాలాజీ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఇంతలో ఆయన కోలుకునే లోపు సోమవారం ఆకస్మిక తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సోదరులు వై.కుమారస్వామి రెడ్డి పార్టీ నాయకులతో కలిసి మంగళవారం తడుకు గ్రామానికి విచ్చేసి బాలాజీ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. బాలాజీ కుటుంబ సభ్యులను పరామర్శించి ఇటువంటి విపత్కర పరిస్థితులలో ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ బాలాజీ పార్టీకి, తడుకు గ్రామానికి ఎనలేని సేవ చేశారని, అలాంటి వ్యక్తి మరణించడం పార్టీకి తీరని లోటన్నారు. ఆయనతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, మండలం వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఎం మహేష్ స్వేరో, జనసేన పార్టీ, చిత్తూరు జిల్లా..**



**ఐరాల,(మేజర్ న్యూస్):** చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలోని శ్రీరంగరాజపురం మండలం పాతపాల్యం గ్రామంలో ఆదివారం రాత్రి కొందరు దుండగులు ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని కూల్చి న దండుగులు పై విచారణ జరిపి వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎం.మహేష్ స్వేరో,జనసేనపార్టీ చిత్తూరు జిల్లా వారు ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహంను కూల్చడం అత్యంత దారుణం మని అన్నారు.ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించి,సమతా మూర్తిగా నిలిచి,ప్రపంచ మేధావిగా ప్రఖ్యాతిగాంచిన అంబేద్కర్ గారి విగ్రహాన్ని కూల్చడం యావత్ అంబేద్కర్ వాదులు, భారతీయులను అవమానించడమే దీన్ని తీవ్రంగా ఖండించారు.. ఈ దుర్ఘటనకు పాల్పడిన వారు ఎవరైనా సరే వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసుల వారిని కోరుతున్నారు.. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేసినారు.. ఎవరైనా సరే బాబాసాహెబ్ అంబేద్కర్ జోలికి వస్తే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపట్టే ప్రసక్తే లేదని హెచ్చ రించారు..

## తాగునీరు, వీధిలైట్లు ఏర్పాటు చేయండి

**పలమనేరు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలోని 19 వ వార్డు పరిధిలోని సిల్క్ ఫామ్ వద్ద త్రాగునీటి సమస్య వీధిలైట్లు చేతి పంపు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయం వద్దధర్నా నిర్వహించారు. వీధిలైట్లు వెలగకపోవడంతో పాములు సంకరిస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలువాపోయారు. సిల్క్ ఫామ్ వద్ద పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారమని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తామాట్లాడుతూ... పేద ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలోరాజా,రమేష్,జయంతి, హైదర్ బాయ్, మహమ్మద్, కైరునిషా, హరి, శాంతమ్మతదితరులు పాల్గొన్నారు.



# దళిత ఆచార్యులుపై దాడి అవమానం

**- చెంగయ్యపై ఖండించిన విద్యార్థి సంఘాలు**

**- దాడికి పాల్పడిన బజరంగ్దళ్ కార్యకర్తలపై వెంటనే ఎస్సీ ఎస్టీ హత్యాచార కేసు నమోదు చేయాలి : నిరసనతో విద్యార్థి జేఏసీ డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం విభాగాధిపతి ఆచార్య చెంగయ్యపై బజరంగ్ దళ్ దాడి యావత్ దళిత జాతికే అవమానమని విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు ఆక్రోశించారు. దాడికి పాల్పడిన బజరంగ్దళ్ కార్యకర్తలపై వెంటనే ఎస్సీ ఎస్టీ అత్యాచార్య కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్వీయూ పరిపాలన భవనం వద్ద ఎస్సీ ఎస్టీ సంఘాలు, విద్యార్థి సంఘాల నేతలు నిరసన చేపట్టారు. దళిత అధ్యాపకులు ఆచార్య చెంగయ్యపై అన్యమత ప్రచారం చేస్తున్నారనే నెపంతో బజరంగ్ దళ్ కార్యకర్తలు దాడి చేసి వాహనం ధ్వంసం చేయడం అమానుషమని వర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ ఆచార్య చెంగయ్యపై అగ్రకులాల ప్రోత్సాహంతో బజరంగ్దళ్, ఏబివిపి కార్యకర్తలమని కొంత మంది యువకులు డిపార్ట్మెంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డారన్నారు. ఆయన షర్ట్ పట్టుకొని బయటికి లాక్కొని రావడంతో పాటు అక్కడ ఉన్న అతని కారును రాళ్లతో, కర్రలతో ధ్వంసం చేశారని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఉపకులపతి నిర్లక్ష్యం కారణంగా దాడి చేసిన వారి మీద ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం అత్యంత బాధాకరం. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ యూనివర్సిటీలో పనిచేస్తున్న ఒక ప్రొఫెసర్ పై దాడి జరిగితే కనీసం పరామర్శ కూడా లేదన్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసే ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్రంగా పరిగణిమని హెచ్చరించారు. చర్యల్లో భాగంగా దాడికి పాల్పడిన బజరంగ్దళ్ కార్యకర్తలపైన వెంటనే ఎస్సీ ఎస్టీ హత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసే విధంగా ఉపకులపతి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు వీసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు లను కలిసి సోమవారం జరిగిన ఘటనపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఆచార్య చెంగయ్యకు న్యాయం జరగకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని, జిల్లా ఎస్పీ, కలెక్టర్ లను కలసి అన్యాయంపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నం ప్రేమ్ కుమార్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేన్నె మల్లికార్జున, మద్దెల.అమృత్ తేజ, సుధాకర్ మాదిగ, మురళి, యుగంధర్, సుబ్రహ్మణ్యం, సుందర్, ముని మనీ, సదాశివ, సుకుమార్, శ్రీధర్, బాటసారి, ప్రభు, పవన్ పాల్గొన్నారు.

# బడి పిల్లలకు ఆధార్ సమస్య తీర్చండి

**- ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేదల పిల్లలకు ఆధార్ కార్డు సమస్య తీర్చాలని ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బడి పిల్లలు ఆదార్ కార్డు సమస్యపై ఇటీవల ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్కు వినతి పత్రం కూడా సమర్పించినట్లు ఈ సందర్భంగా కేవీ రమణ గుర్తు చేశారు. ప్రగతి సంస్థలో పని చేసే సిబ్బంది ఇటీవల శ్రీకాళహస్తి. ఏర్పేడు. రేణిగుంట మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఆదార్ కార్డులపై సర్వే చేశారన్నారు. ఈ మూడు మండలాల్లో 52 ప్రభుత్వ పాఠశాలల్లో 230 మంది విద్యార్థులకు ఆధార్ కార్డులు లేనట్లు ఆ సర్వేలో తేలిందన్నారు. వీరిలో అత్యధికులు గిరిజన విద్యార్థులు ఉన్నారని కేవీ రమణ పేర్కొన్నారు. ఆదార్ కార్డు లేక పోవడం వలన ఆ బడి పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. పదవ తరగతి పరీక్షలకు హాజరు అవడానికి కూడా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఈ పేద విద్యార్థులు ఆధార్ కార్డు తీసుకోవడానికి అనేక నిబంధనలు పెడుతున్నారని కేవీ రమణ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు తీసుకోవాలంటే జనన ధృవీకరణ పత్రం తప్పకుండా తీసుకురావాల్సి వస్తోందన్నారు. ఈ ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే... నోటరీ తీసుకురావాలని అధికారులు చెబుతున్నారని... ఇందుకోసం ఒక్కో విద్యార్థి రూ.300 వెచ్చించాల్సి వస్తోందన్నారు, ఇదే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు తిరగడానికి అదనపు ఖర్చు భరించాల్సి వస్తోందన్నారు. పూట గడవని పేద విద్యార్థులు ఇంత ఖర్చు ఎలా భరిస్తారని కేవీ రమణ ప్రశ్నించారు. ఆదార్ కార్డు లేక పోతే విద్యార్థుల చదువే ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ఈ సమస్యలు దృష్టిలో ఉంచుకుని పేద విద్యార్థులకు ఆదార్ కార్డు మంజూరు చేయడానికి సడలింపులు ఇవ్వాలని కేవీ రమణ విజ్ఞప్తి చేశారు. ఈ ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించాలని ఆయన కోరారు.

# శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తనిఖీ

**- శ్రీకాళహస్తి తెలుగుదేశం నాయకురాలు బొజ్జల బృందమ్మ**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ఆమె ఆస్పత్రిలో రోగులను పరామర్శించి ఆసుపత్రిలో ఏ విధంగా వారికి వైద్య సౌకర్యాలు అందజేస్తున్నారో రోగులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు పట్ల ఆప్యాయతతో మెలిగి వారికి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించవలసిందిగా ఆమె వైద్యులకు సూచించారు. బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ గత ఐదేళ్లలో శ్రీకాళహస్తి ఆస్పత్రిలో పేదవారికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి పై దృష్టి సారించి రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడంతో పాటు ఆసుపత్రిలోని డాక్టర్లు రోగులను ఆప్యాయతతో పలకరించే విధంగా ఉండాలని డాక్టర్లను కోరామని తెలియజేశారు. డయాలసిస్ సెంటర్లో సరైన వైద్యులు లేకపోవడం వల్ల డయాలసిస్ పేషెంట్లకు మెరుగైన వైద్య సౌకర్యం అందడం లేదని. డయాలసిస్ సెంటర్ కు మెరుగైన వైద్యులతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలు కావాలంటే తాము ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరామని త్వరలో శ్రీకాళహస్తి డయాలసిస్ సెంటర్ కు అనుభవిజ్ఞులైన వైద్యుల్లత పాటు మెరుగైన వైద్య సౌకర్యాలతో డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించే విధంగా తమ ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని తెలియజేశారు.

## తుఫాన్ ప్రభావంతో కూలినగోడ

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల టీచర్స్ కాలనీలో నారాయణమ్మ నివాసముంటున్న ఇల్లు తుఫాను ప్రభావంతో వర్షంతో తడిసి తడిసి కూలిపోవడం జరిగింది.ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణాప్రాయం జరగలేదు.ఈ సంఘటన తెలిసిన వెంటనే గ్రామ రెవిన్యూ అధికారి శ్రీపతి రెడ్డి వెంటనే సమాచారం తాహాశిల్దార్ దృష్టికి తీసుకొని వెళ్ళి సంఘటన ప్రదేశాన్ని సందర్శించి,వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నివేదికను తయారుచేసి ఉన్నతాది కారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామరెవిన్యూ సహాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** పాతపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ సంఘం తరపున కొత్తపల్లి మిట్టలో కొవ్వొత్తులతో నిరసనలు తెలిపారు. చిత్తూరు దళిత పోరాట హక్కుల సమితి అధ్యక్షులు దామోదరం మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. నేడు అంబేద్కర్‌కు అవమానం జరిగితే ఈ అధికారులు ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు. అరెస్టు చేయలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాజకీయాలకతీతంగా ప్రజా సంఘాలను కలుపుకొని నిందితుని అరెస్టు చేసేంతవరకు నిరాహార దీక్షకు పూనుకుంటామని తెలిపారు. వెంటనే విగ్రహం ధ్వంసం చేసిన చోటనే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా దళితుల పోరాట హక్కుల సమితి దామోదరం, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు రఘు, దళిత యువ నాయకులు దాసరి సతీష్, గురునాథం, జీవన్, యాకుబ్, భాష ,శాంభమూర్తి శేషాద్రి, కన్నయ్య, ఉమాపతి దళిత నాయకులు పాల్గొన్నారు.



## 7న టీచర్స్, పేరెంట్స్ మీటింగ్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని138 పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ఈనెల 7తేదీ నిర్వహించడం జరుగుతుందని మంగళవారం ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సహ సంబంధాలు నెలకొల్పి విద్యారంగంలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై స్కూల్ నందు ఏవైనా సమస్యలు ఉన్న ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని వారి తెలిపారు పాఠశాల అభివృద్ధికి పాఠశాల కమిటీలు తోడ్పడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 రెడ్డప్ప సెట్టి, పిఆర్‌పిలు పాల్గొన్నారు.



## అగ్రవర్ణాల నుండి వేలవేడు దళితులు భూములు కాపాడండి

**తహశీల్దార్‌కు వేలవేడు దళితులు వినతి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వేలవేడు గ్రామ దళితులకు సంబంధించిన భూములను ఆక్రమణలు నుంచి కాపాడాలని మంగళవారం శ్రీకాళహస్తి రెవెన్యూ అధికారులుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వేలవేడు దళితులు సాగుచేసుకుంటున్న భూములును అదే గ్రామానికి చెందిన శేషాద్రి నాయుడు. అతని కుమారులు నర్రా హరి. నర్రా నారాయణలు ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. అడిగిన దళితులుపై భౌతిక దాడులకు పాల్పడుతూ. భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు. వేలవేడు దళితులు పాల్గొన్నారు.



## జన్మస్థల శివాలయాన్ని పరిశీలించిన తహశీల్దార్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అనుప్పల్లి పంచాయితీ రేఖల చేను గ్రామ సమీపంలోని జన్మస్థల శివాలయాన్ని మంగళవారం తాసిల్దార్ వెంకటరమణ పరిశీలించా రు. ఇటీవల గ్రామానికి చెందిన కొంత మంది జన్మస్థల శివాలయం పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. దీనిపై గ్రామస్తులతో విచారణ జరిపి ఇరువర్గాల నుంచి వాంగ్మూలం నమోదు చేసి ఉన్నత అధికారులకు సమర్పిస్తామని తాసిల్దార్ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే రమేష్ బాబు, ఆర్ఐ లక్ష్మీనారాయణ, అనుప్పల్లి పంచాయితీ రెవెన్యూ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఘనంగా పెరుమాళ్ స్వామి జీర్ణద్ధరణ అష్టబంధన మహా సంప్రోక్షణ

**భక్తకోటి మహాజనులు భక్తాదులు అందరూ ఆహ్వానితులే**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని చిన్న బొగుపల్లిలో నెలకొని ఉండు శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న తిమ్మారాయ స్వామి పెరుమాళ్ స్వామి జీర్ణద్ధరణ అష్టబంధన మహాసంప్రోక్షణ కుంభాభిషేకమును బుధవారం నుంచి శుక్రవారం వరకు 3 రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం ప్రథమము విశ్వక్సేన ఆరాధన మహాగణపతి పూజ, శుద్ధి పుణ్యాహ్నం వాస్తు శాంతి వాస్తు హోమం, స్థల శుద్ధి రక్షాబంధనము ధ్వజారోహణము, గురువారం యాగశాల ప్రవేశము,అంకురార్పణం ఆచార్య వర్ణం దీప మహాలక్ష్మి పూజ, వాద్య సరస్వతీ పూజ, మహా సుదర్శన హోమం పంచసూక్త హోమము వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతేకాకుండా స్వామివారికి సుప్రభాత సేవ దీపారాధన మహా సంకల్పము విశ్వక్సేన ఆరాధ్య మహాగణపతి హోమము నవగ్రహ శాంతి మృత్యుంజయ హోమము శ్రీవారికి అమ్మవార్లకు ప్రాణ ప్రతిష్ట హోమము నాడి సంధానం శాంతిహోమము మహా పూర్ణహృతి కలశము ఊరేగింపు మహా కుంభాభిషేకమును అత్యంత ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. అన్నదానం సైతం నిర్వహించినట్లు తెలిపారు. కావున చుట్టుపక్కల గ్రామస్తులు భక్తకోటి మహాజనులు భక్తాదులు అందరూ విచ్చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి అనుగ్రహముకు పాత్రులు కావాలని గ్రామస్తులు కోరారు.

## ముద్ర రుణాల మంజూరులో ఏపీకి ప్రాధాన్యత నివ్వాలి

**ముద్రలోన్స్ విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది**

**చిత్తూరు పార్లమెంటులో పి.యం.ఈ.జి.పి పథకం అమలకు కేంద్ర ఆర్థిక శాఖ సహకరించాలి**

**లోకసభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**బ్యాంకింగ్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు భేష్**




**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరచిన ముద్రరుణాలకు సంబంధించి, నిధులను రాబట్టడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనుకబాటుకు గురైందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఈసారి ముద్ర లోన్స్ మంజూరులో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ప్రాధాన్యతనివ్వాలని ఆయన ఎన్డీఏ సర్కారుకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ పురోభివృద్ధికి దోహదపడాలని విన్నవించారు. పార్లమెంట్ సమావేశా లకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మంగళ వారం ఢిల్లీ లోకసభలో ప్రసంగించారు. బ్యాంకింగ్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు భేష్ అని కొనియాడారు. 1934 రిజర్వ్ బ్యాంక్ యాక్ట్,1949 బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1970 కంపెనీల యాక్ట్‌ల వల్ల బ్యాంకింగ్ రంగంలో పారదర్శకతకు పెద్దపీట వేయడంతో పాటు, ఖాతాదారులకు భద్రత, సైబర్ క్రైమ్ తగ్గించేందుకు వీలవుతుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., డిపాజిటర్ల సంఖ్యను పెంచేందుకు దోహదం చేస్తాయన్నారు. భవిష్యత్ తరాల దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం, సరికొత్త సంస్కరణల ద్వారా బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. ఇకపోతే నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ.ఎం. ఈ.జి.పి పథకాన్ని చిత్తూరు పార్లమెంటులో అమలుపరుస్తున్నామని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఇందుకు కేంద్ర ఆర్థిక శాఖ సహకరించాలని కోరారాయన. పీఎంఈజిపి పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ.., బ్యాంకు నుంచి రుణాలు మంజూరు అయ్యేవిధంగా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.

## ఫిబ్రవరి 27 నుంచి అంతర్జాతీయ తెలుగు భాషా ఉత్సవాలు

**ఉత్సవాల పత్రికను ఆవిష్కరించిన వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు భాష పరిరక్షణ లక్ష్యంగా ఫిబ్రవరి 27 నుంచి అంతర్జాతీయ తెలుగు భాష ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్వీయూ అధికారులు తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణ లక్ష్యంతో తెలుగు అధ్యయన విభాగం-ప్రాచ్య పరిశోధనా సంస్థ - బెంగళూరుకు చెందిన తెలుగు సంపద సంస్థలు సంయుక్తంగా రెండు రోజులపాటు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించనున్నారు. తెలుగు భాష ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను మంగళవారం ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సమాజంలో వస్తున్న అనేక మార్పుల కారణంగా భాషా, సాహిత్య రంగాల్లోనూ మార్పు చేర్పులు అవసరమవుతుందన్నారు. సాహిత్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వినియోగించుకోవలసిన అవసరం ఉందన్నారు. తెలుగు పరిశోధకులు, కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిఅధ్యాపకులు, సాహిత్యాభిమానులు ఈ సదస్సులో పరిశోధన పత్రాలను సమర్పించవచ్చని వారు కొరారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ, ఓఆర్ఐ డైరెక్టర్ ఆచార్య పీసీవెంకటేశ్వర్లు, డిఓఏ డైరెక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.



## యువనేత పార్థసారథి ఆధ్వర్యంలో మెడిసిన్ వితరణ

**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం పరిధిలోని ఈచనేరి గ్రామంలో కె. పార్థసారథి గారి ఆధ్వర్యంలో మెడిసిన్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ తీవ్ర వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా గ్రామంలో ప్రజలు చిన్న పిల్లలు కు అంటు వ్యాధులు,విష జ్వరాల బారిన పడకుండా ఉండడానికి, పడిన నివారించడానికి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల కోసం కొన్ని రకాల మందులు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా జనరల్ సెక్రెటరీ కె. యువరాజ్ స్వేరో, అనిల్ కుమార్, మంజిత్ కుమార్ మరియు యువత తదితరులు పాల్గొన్నారు.



## అన్యమత ప్రచార వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పేరుగాంచి పవిత్రమైన శ్రీవారి పాదాల చెంత చదువులకు నిలయమైన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తరగతిగదులలో అన్యమత ప్రచారం చేస్తున్న ప్రొఫెసర్లపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం విసి సిహెచ్ అప్పారావుకు కలసి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో అన్యమత ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సబ్జెక్టు పాఠాలు చెప్పాల్సిన అధ్యాపకులు అన్య మత బోధనలు చేయడం దారుణం అన్నారు. ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు పూజారి రాఘవేంద్ర మాట్లాడుతూ ఎస్వీయూలోని ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగానికి చెందిన అధ్యాపకులు ఆచార్య సిహెచ్. చెంగయ్య వర్సిటీలో మతప్రచారం చేస్తూ, వర్సిటీలో తరగతి గదిలో పాఠాలు చెప్పాల్సిన అధ్యాపకుడు మతబోధనలు చేయడం, హిందూ దేవతలను నీచంగా మాట్లాడడం, విద్యార్థులని వేధిస్తుండడం దారుణం అన్నారు. విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పించాల్సిన అధ్యాపకుడు ఇలా చేయడం దుర్మార్గమైన చర్యగా విమర్శించారు. విద్యార్థుల మతమార్పిడి చేస్తున్న, ఒక ప్రొఫెసర్‌గా విద్యార్థులకు బోధించడం ఆపేసి నిరంతరం అదే పనిగా అన్యమత ప్రచారం చేయడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. కావున ప్రొఫెసర్ చెంగయ్యను తక్షణమే విధులు నుంచి తొలగించి కఠినమైన చర్యలు తీసుకోవాలని విసి ఆచార్య అప్పారావుకు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర,పవన్, ఈశ్వర్, నందకిషోర్, కార్యకర్తలు పాల్గొన్నారు.





## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండలంలోని పారిశుధ్య పనులపై దృష్టి అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని గూడూరు డి ఎల్ డి ఓ వాణి రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం వాకాడు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఇటీవల ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామాలు అతలాకుతులమయ్యాయని కొన్నిచోట ఇళ్లల్లో కి వర్షపు నీరు వచ్చాయని, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని వెంటనే అంటువ్యాధులు ప్రబలకుండా వెంటనే పారిశుధ్య పనులు, శానిటేషన్ కార్యక్రమం చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో అన్నపూర్ణ రావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెంకటేష్



**పుత్తూరు, మేజర్ న్యూస్:** సిపిఎం 14వ జిల్లా మహాసభలు సత్యవేడు మండలంలో 1, 2, తేదీల్లో మస్తాన్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల పోరాటాలను సమీక్ష చేసి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించారు. అనంతరం తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పుత్తూరు పట్టణానికి చెందిన ఆర్ వెంకటేష్ ను సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన పరాటాలు నిర్వహిస్తామని అన్నారు అందుకు పుత్తూరు పార్టీ సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు.

## నేడు గురుకుల పాఠశాలను సందర్శించనున్న ఎమ్మెల్యేకె ఆదిమూలం



**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్ :** బుచ్చి నాయుడు కండ్రిగ మండలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం పర్యటించనున్నారు. మంగళవారం ఈ పాఠశాల కు చెందిన విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ బుచ్చి నాయుడు కండ్రిగలో తహశీల్దారు కార్యాలయం. పోలీస్ స్టేషన్‌ల వద్ద ధర్నా చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు సమస్యలపై తక్షణం స్పందించిన ఎమ్మెల్యే బుధవారం ఉదయం 9 గంటలకు బుచ్చినాయుడు కండ్రిగ ఏకలవ్య గురుకుల పాఠశాలకు చేరుకొని విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోనున్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులతో మాట్లాడి విద్యార్థుల సమస్యలను వెంటనే కోరారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లోనూ రాణించాలి...

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**శాంతిపురం మేజర్ న్యూస్:** దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించి సమాజంలో అన్ని రంగాల్లోనూ ముందుకు సాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక భవిత సెంటర్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని, ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని అన్నారు. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో



రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని, దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్డీఏ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాల్సిందిగా వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు అవసరమైన సాయం అందించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహబూబ్ బాషా, సంక్షేమ శాఖ సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక విద్యా శాఖ కార్యాలయం వద్ద ఉన్న భవిత కేంద్రం నందు ప్రపంచ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాశాఖ అధికారిణి లీలారాణి, మండల విద్యాశాఖ అధికారిబాల సుందరం ఆధ్వర్యంలో విజయవంతంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు షంషేర్, ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, తిరుమల జ్యువలరీ అధినేత చెంచు రెడ్డి, హాజరైనారు. కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ మాట్లాడుతూ.... పిల్లల తల్లిదండ్రులకు భవితా కేంద్రంలోని జరుగుతున్న సేవల గురించి తెలియజేస్తూ క్రమం తప్పకుండా పిల్లల్ని భవిత కేంద్రాలకు పంపించాలని ప్రతి పిల్లవానిలో ఏదో ఒక ప్రతిభ కలిగి ఉంటుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. అదే విధంగా హెచ్ ఎం శంషీర్ మాట్లాడుతూ.... పిల్లల చదువులో ప్రతిభ కనబరిచిన యెడల అన్ని రంగాలలో దివ్యాంగుల పిల్లలకు ప్రభుత్వం మొదటి స్థానం ఇస్తుందని తెలియజేశారు. అనంతరం బంగారు షాపు యజమాని చెంచు రెడ్డి 30 మంది దివ్యాంగుల పిల్లలకు స్వెటర్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లలకు ఇంకా ఏదైనా సహాయాన్ని భవిష్యత్తులో అందజేయడానికి ముందుంటానని చెప్పడం జరిగింది. అనంతరం మంగేశ్వరి ( సహిత



విద్య అధ్యాపకురాలు) మాట్లాడుతూ.... దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ..... మీరు అదర్య పడవద్దని పిల్లల వారి ఆత్మ విశ్వాసమే వారిని ముందడుగు నడిపిస్తుందని తెలిపారు. అనంతరం మురళి (సహిత విద్య అధ్యాపకుడు )మాట్లాడుతూ.,.. కేంద్రంలోని జరుగు సేవలను క్రమ తప్పకుండా పిల్లలు హాజరు కావాలని సూచించారు. కేంద్రంలో పిల్లలకు సంబంధించిన స్టేషనరీ వస్తువులను ఆపద్బాంధవు చిల్డ్రన్ ట్రస్ట్ వారు 2వేలు రూపాయలకు విలువగల వస్తువులను అందించారు. పిల్లలకు మంచి విందు భోజనంతో పాటు మంచి స్వీటు సేవరీలు ఇవ్వడంజరిగిందన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం సస్యశ్యామలం

### - సూళ్లూరుపేట నియోజకవర్గ రైతుఅధ్యక్షులునారాయణ రెడ్డి




**ఓజిలి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం అవుతుందని పెన్షన్ పెంచుతామని ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం మాట నిలబెట్టుకుని పెరిగిన పెన్షన్‌ను లబ్ధిదారులకు అందించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికి దక్కుతుందనిసూళ్లూరుపేట నియోజకవర్గ రైతు అధ్యక్షులు వెందోటి నారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పెన్షన్ కోసం ఎదురు చూసేవారని ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో తొలిరోజే ఇంచు మించు నూరుశాతం లక్ష్యాలను పూర్తి చేస్తున్నార న్నారు. పెంచిన పింఛన్లతో పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని, ప్రత్యేకించి నెల పూర్తి కాకముందే ఒక రోజు ముందే పింఛను నగదు అం దించడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్రా న్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. డీఎస్సీ, లాండ్ టైట్లింగ్ రద్దు, నైపుణ్య శిక్షణ పెంచేందుకు సిల్క్‌సెంటర్లు, పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు. కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదని, తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిన పార్టీ అన్నారు. నేటికీ సామాజిక న్యాయం నూరుశాతం అమలవుతున్నది ఒక్క టీడీపీలోనే అంటే అతిశయోక్తి కాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి, పథంలో ముందుకు నడిపిస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# దేశానికే తలమాణికం సెంటర్ అఫ్ ఎక్సలెన్సి కుప్పం

### - హార్టికల్చర్ హబ్ లో విదేశీయులకు శిక్షణ

**శాంతిపురం మేజర్ న్యూస్:** దేశానికే తలమాణికం సెంటర్ అఫ్ ఎక్సలెన్సి(సి ఓ ఈ), కుప్పం అని, ఇజ్రాయిల్ టెక్నాలజీ తో మొట్టమొదటి సారిగా కుప్పంలో ఏర్పాటు నూతన వంగడాల ప్రయోగాల్లో దూసుకెళ్తోందని ఎం ఎల్ సి కంచెర్ల శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం కుప్పం లోని హార్టికల్చర్ హబ్ లో రాష్ట్ర ప్రభుత్వం - హార్టికల్చర్ మిషన్- ఇండో ఇజ్రాయిల్ ఎంబస్సే న్యూ ఢిల్లీ వారి సహకారం తో, ఉద్యాన శాఖ లో శాస్త్రీయ సాంకేతిక పద్ధతుల్లో రంగంలో మల్చింగ్, డ్రిప్, సాగు పద్ధతులు మరియు నర్సరీ లలో, పాలి హౌసెస్ లో మొక్కలు అంటు కట్టే విధానం, పంటల సాగు విధానం, సస్యరక్షణ అంశాలపై 12 రాష్ట్రాలకు చెందిన 40 మంది ప్రభుత్వ ఉద్యాన శాఖ అధికారులకు డిసెంబర్ 3 నుండి డిసెంబర్ 5 వరకు నిష్ణాతులైన శిక్షకులచే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు..మొదటి రోజు అయిన మంగళ వారం ఈ అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమము లో ఇండో ఇజ్రాయిల్ ఎంబస్సి న్యూ ఢిల్లీ, అగ్రికల్చర్ అటాచి (ప్రతినిధి) ఉరీ రూబీన్ స్టీన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ బ్రహ్మదేవ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి జిల్లా ఏపీఎంఐపి అధికారి బాలసుబ్రమణ్యం, హార్టికల్చర్ ఏడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ...విదేశీయుల బృందం కుప్పం లోని హార్టికల్చర్ హబ్ లో పరిశోధనలు చేసేందుకు రావడంతో తాము సాధించిన పెద్ద విజయం అని అన్నారు. మూడు రోజులుగా విదేశీయులు కుప్పం సెంటర్ అఫ్ ఎక్సలెన్స్ లో శిక్షణ పొందనున్నారని, ముఖ్య మంత్రి గారి దూర దృష్టితో ఆలోచించి మారుమూల ప్రాంతంలో విదేశీ పరిజ్ఞానంతో హార్టికల్చర్ హబ్ ను ఏర్పాటు



చేసారని, ఇక్కడ వివిధ రకాల నూతన వంగడాలు సృష్టించి జాతీయ స్థాయిలో హార్టికల్చర్ హబ్ ను నిలబెట్టారని కొనియాడారు. కుప్పంలో ఒకప్పుడు ఒకే రకమైన మూస పద్దతిలో పంటలు పండించే వారని అలాంటి వారు ఇప్పుడు బహుళ పంటలు పండిస్తూ మంచి ఆదాయం పొందు తున్నారనన్నారు. రైతుల కోసం ఎన్నిరకాల ప్రయోగాలు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందనన్నారు. అదే విధంగా తొందరలోనే విద్యార్థులు కూడా శిక్షణ తీసుకునేలా కార్యక్రమాలు రూపొందిస్తామని, హార్టికల్చర్ యూనివర్సిటీ కూడా కుప్పంకి తీసుకొచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. రైతులు ఒకే విధానాన్ని పాటించకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించే విధంగా చూసేందుకు అన్ని విధాలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. అదే విధంగా వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులకు తాము అవలంభిస్తున్న పద్ధతులను హార్టికల్చర్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ బాబు, విదేశీ ప్రతినిధులు, హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

## సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లింపులు

**తిరుపతి పట్టణ , పరిసరప్రాంతాల వారు క్యూఆర్ కోడ్ సహాయంతో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు**

**ఎస్.ఈ. పి.సురేంద్ర నాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాల వారికి సులభ పద్ధతులో క్యూఆర్ కోడ్ సహాయం తో విద్యుత్ బిల్లు చెల్లింపులకు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ శ్రీకారం చుట్టిందని తిరుపతి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సురేంద్ర నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. తిరుపతి పట్టణ పరిసర ప్రాంతాల వారికి ఈ నెల(డిసెంబర్) ఇచ్చు కరెంటు బిల్లుపై క్యూఆర్ కోడ్ ముద్రించడం జరిగిందని ఈ క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో విద్యుత్ బిల్లులను సులభంగా చెల్లించవచ్చని ఎస్.ఈ. తెలిపారు.విద్యుత్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ సరళతరం చేయడానికి ఈ పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈనెల అనగా డిసెంబర్ నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల క్రింది భాగంలో క్యూఆర్ కోడ్ ఉంటుందని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లించవచ్చని తెలిపారు . ఫోన్ పే ద్వారా గానీ గూగుల్ పే ద్వారా గాని స్కాన్ చేసిన వెంటనే బిల్లు వివరములు, సర్వీసు



నెంబరు, బిల్లు మొత్తం మొదలగు వివరాలన్నీ మీ మొబైల్ నందు కనిపించును వెంటనే చివర ప్రొసీడ్ టు పే అని ఉంటుంది, దీనిపై నొక్కామంటే మనం కట్టవలసిన బిల్లును మొత్తం తీసుకుంటుంది. ఒక ముఖ్య విషయం మీయొక్క సర్వీస్ నందు బకాయి ఉన్నట్లయితే (గత నెల కట్టని) వారికి క్యూఆర్ కోడ్ బిల్లు నందు కనిపించదు. కనుక బకాయిలు ఉన్న వినియోగదారులు పాత పద్ధతిలోని బిల్లులు చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసులు అకౌంట్స్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారులకు శిక్షణ తరగతులు

**అకస్మాత్తుగా ఎన్నికల వాయిదా.**

**వివరాలు వెల్లడించిన ఎంపీడీవో ఎన్ విజయకుమార్.**



**తడ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారి మరియు పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణా తరగతులు మంగళవారం మండల పరిషద్ కార్యాలయం నందు నిర్వహించ ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కారణాలవల్ల తే 8.12.2024 ది న జరగవలసిన ఎన్నికలు వాయిదా వేసినట్లు సమాచారం మేరకు వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ తెలిపారు తిరిగి ఎన్నికలు ఎప్పుడు అనేది రాష్ట్ర ప్రభుత్వం తేదీని ఖరారు చేసినప్పుడు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## జనసేనఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

**ప్రెస్ క్లబ్ వద్ద జాబ్ యూనియన్ తో కలిపి జర్నలిస్టులు నిరసన**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** జీ తెలుగు రిపోర్టర్ పై దాడికి పాల్పడిన ఎమ్మెల్యే వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని జాప్ సంఘ ప్రతినిధులు, జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జర్నలిస్టు పై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం జాప్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, ప్రెస్ క్లబ్ వద్ద అసోసియేషన్ సభ్యులు, జాబ్ యూనియన్, జర్నలిస్టులు ప్రతినిధులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారని గుర్తు చేశారు. రిపోర్టర్ పై దాడికి పాల్పడిన పోలవరం ఎమ్మెల్యే అనుచరులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి దాడులు పునరావతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జాబ్ అసోసియేషన్ నాయకులు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.